
RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY — తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 9 | సంచిక : 17 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శనివారం, జులై 05, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 17 | EDITOR : MERUGU CHANDRAMOHAN | SATURDAY July,05,2025 | PAGES : 8 RS : 4 /- |

## ఆగస్టులోపే నక్సల్సను తుడిచిపెట్టేస్తాం..



**హైదరాబాద్, జూలై 04, (తెలంగాణ దిశ) :**చాలా మంది యోధులు చిన్న వయసులోనే స్వాతంత్ర్య కోసం ప్రాణాలు వదిలారు అని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు వంటి వాళ్ళు ఎంతోమంది తమ ప్రాణాలు వదిలారు.. భారత స్వాభిమానం, తెలుగు రాష్ట్రాల గుర్తుగా నిలిచిపోయారు.. అల్లూరి కేవలం పోరాట యోధుడే కాదు ప్రజలు కోసం అన్ని కోల్పోయిన నాయకుడు గుర్తుకు వస్తాడు.. సాంస్కృతిక ఆత్మ భారతదేశాన్ని ఐక్యంగా ఉంచుతుంది.. అల్లూరి పేరు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కే కాదు దేశం మొత్తం గుర్తింపు ఉంది.. ఆడవుల నుంచి పుట్టిన పోరాటాలు ఇప్పటికీ గుర్తున్నాయి.. దశాబ్దాల పోరాటాలకు ఆయన మార్గదర్శనం చేశారు.. అడవుల్లో ఆయన పోరాటాలు బ్రిటిష్ వారిని వణికించాయి.. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తప్పనిసరి పరిస్థితుల్లో ఆయుధాలు ఎత్తాల్సి వచ్చింది అని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఇక, గిరిజనులపై, వారి భూమి పై ఆంక్షలు విధించారు అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

### వచ్చే ఎన్నికల్లో 15 ఎంపీ సీట్లు..

# 100 అసెంబ్లీ స్థానాల్లో గెలిచి వస్తాం..

## వచ్చే ఎన్నికల్లో సీట్లు పెరగబోతున్నాయి-వందకి ఒక్క సీటు కూడా తగ్గకుండా గెలుస్తామని ఖర్గేకి మాటిస్తున్నాం: సీఎం రేవంత్



**హైదరాబాద్, జూలై 04, (తెలంగాణ దిశ) :**ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న సామాజిక న్యాయం సమరభేరి సభలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో సీట్లు పెరగబోతున్నాయి.. యూత్ కాంగ్రెస్, , పార్టీ జిల్లా అధ్యక్షుల్లో చాలా మందికి మన ప్రభుత్వంలో పదవులు వరించాయి.. పార్టీ పదవులను క్యాజువల్ గా తీసుకోవద్దు..కొత్తగా ఎమ్మెల్యేలు వచ్చిన చోట బాధ పడకండి.. మీకు టికెట్లు ఇచ్చి ఎమ్మెల్యేలుగా గెలిపించే బాధ్యత పార్టీ తీసుకుంటుంది అని భరోసా ఇచ్చారు. మిమ్మల్ని మంత్రులు చేసే అవకాశం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ చూసుకుంటారు.. టికెట్ల కోసం డిల్లీకి పోవాల్సిన బాధ లేదు.. మీకు టికెట్లు ఇచ్చి తొవ్వ ఖర్చులు ఇచ్చి కూడా పంపుతామన్నారు. వచ్చే ఎన్నికల్లో 15 ఎంపీ సీట్లు.. 100 అసెంబ్లీ సీట్లు గెలిచి వస్తాం.. 100కి ఒక్క సీటు కూడా తగ్గకుండా గెలుస్తామని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేకి మాటిస్తున్నాను అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఇక, పనిలో పడి ప్రచారం చేసుకోవడం లేదు మనం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎందుకు ప్రచారం చేసుకోలేక పోతున్నామో అర్థం కావడం లేదన్నారు. వాళ్ళు దుబాయ్ లో ఆఫీసులో పెట్టీ మనపై దుష్ప్రచారం చేస్తున్నారు.. సోషల్ మీడియాలో యుద్ధం ప్రకటించండి అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో కల్వకుంట్ల కుటుంబాన్ని తునతునకలు చేయండి.. మమ్మల్ని మీరు గెలిపించారు.. మిమ్మల్ని నేను గెలిపిస్తాను.. ఆ బాధ్యత నేను తీసుకుంటాను.. అన్ని పదవులను త్వరలోనే భర్తీ చేస్తాం.. అప్పటి వరకు విశ్రమించను అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనలో మనం చాలా విజయాలు సాధించాం.. ఇక, నేను పీసీసీగా ఉన్న సమయంలో 45 లక్షల మంది క్రియాశీలక సభ్యత్వం చేసుకున్నారు.. యూత్ కాంగ్రెస్, , పార్టీ జిల్లా అధ్యక్షుల్లో చాలా మందికి మన ప్రభుత్వంలో పదవులు వరించాయి.. పార్టీ పదవులను క్యాజువల్ గా తీసుకోవద్దు.. పార్టీ పదవులతోనే మీకు గుర్తింపు, గౌరవం వస్తుందని రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే, రాజకీయాల్లో మీ ఎదుగుదలకు ఇది ఉపయోగపడుతుంది అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయి.. రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషను, జమిలి ఎన్నికలు ప్రభావితం చేయబోతున్నాయి.. నూతన నాయకత్వానికి 2029 ఎన్నికలు వేదిక కావాలి అని సూచించారు. నాయకులుగా ఎదగాలంటే ఇప్పటి నుంచే కష్టపడాలి అన్నారు. గ్రామాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమన్వయంతో పని చేయాలి.. మన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేర వేయాలి.. ఢిల్లీలో ఉం డే మోడీగల్లీలోని కేడీ అయినా.. రైతు సంక్షేమం విషయంలో తేల్చుకునేందుకు రండి, సవాళ్లకు సిద్ధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలకు గట్టి సవాల్ విసిరారు. కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను ఖాతాల్లో జమ చేసి, వ్యవసాయాన్ని దండుగ నుంచి పండుగగా మార్చిన ఘనత తమదంటూ రేవంత్ రెడ్డి గ ర్వంగా వెల్లడించారు. 24 గంటల ఉచిత కరెంట్, రుణ మాఫీ సహా రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను అమ లు చేసి తెలంగాణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రైతుల శ్రేయస్సు కోసం చేసిన బహిరంగ చర్చకు రావాలని బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు రేవంత్ సవాల్ చేశారు. రైతుల బాగు కోసం ఎవరు ఎంత చేశారో తేల్చుకునేందుకు రావాలని కోరారు.

## గ్రూప్ 1పై ముగిసిన వాదనలు... తీర్పు రిజర్వ్



**హైదరాబాద్, జూలై 04, (తెలంగాణ దిశ) :** గ్రూప్ 1 నియామకాలపై దాఖలైన పిటిషన్ల పై హై కోర్టు చెపట్టిన విచారణ పై వాదనలు ముగిశాయి. గత ఐదు రోజులుగా పిటిషనర్ల తరపున , టీజీపీఎస్సీ తరపున వాదనలు జరుగుతున్నాయి. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష పేపర్ల వాల్యూయేషన్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తు పలువురు అభ్యర్థులు హై కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఏప్రిల్ నెలలో విచారణ జరిపిన హైకోర్టు నియామాకాల పై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడంతో నియమాకాల ప్రక్రియ జరగలేదు. సర్టిఫికేట్ వేరిఫికేషన్ నిర్వహిం చవచ్చని టీజీపిఎస్సీకి ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో మెయిన్స్ అర్హత సాధించిన కొందరూ అభ్యర్థులు నియామకాలు చెపట్టాలని హైకోర్టును ఆశ్రయించా రు. ఈ పిటిషన్లపై హైకోర్టు జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చెపట్టింది. పిటిషనర్ల తరుపున అడ్వకేట్ వాదనలు వినిపించారు. టీజీపిఎస్సీని కౌంటర్ దాఖలు చేయాలని హై కోర్టు ఆదేశాలివ్వగా టీజీపిఎస్సీ తన వాదనలు వినిపించింది. శుక్రవారం జరిగిన విచారణలో టీజీపిఎస్సీ తరపున వాదనలు వినిపించారు.

## సామాజిక న్యాయ భేరి కాదు.. సామాజిక అన్యాయ భేరి

### కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, జూలై 04, (తెలంగాణ దిశ) :**హైదరాబాద్ లో ఎల్బీ స్టేడియంలో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ సామాజిక న్యాయ సమర భేరి సభ జరిగిన సంగతి తెలిసిందే. ఈ సభకు ముఖ్య అతిధిగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే హాజరవగా.. సీఎం రేవంత్ రెడ్డి సహ రాష్ట్ర అధినాయకత్వం, మంత్రులు ఎమ్మెల్యేలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయం, రాజ్యాంగ రక్షణ, మరియు బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమంపై దృష్టి సారించినట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. అయితే, ఈ సభపై బీజేపీ నాయకుడు, కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ సభ పేరును 'సామాజిక న్యాయ భేరి' అని కాకుండా 'సామాజిక అన్యాయ భేరి' అని పెట్టుకుంటే సరిగ్గా సరిపోయేది అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్ల పాలనలో వెనుకబడిన వర్గాల(బీసీలను) వారిని ఎన్నడూ ప్రధానమంత్రి గాని ముఖ్యమంత్రిగా నియమించలేదని విమర్శించారు. తెలంగాణలో బీసీలకు మంత్రి పదవులు ఇవ్వడంలో ఆలస్యం చేస్తోందని, కుల గణన పేరుతో బీసీల జనాభా సంఖ్యను తగ్గించే కుట్ర చేసినట్లు ఆరోపించారు. ఈ సభ పేరును సామాజిక న్యాయంతో ముడిపెట్టడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని సామాజిక న్యాయ సమర భేరి అని పేరు పెట్టుకున్నారు? అని కాంగ్రెస్ నేతలను బండి సంజయ్ ప్రశ్నించారు.

# హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం

## 'కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి' సభలో ఖర్గే



**హైదరాబాద్, జూలై 04, (తెలంగాణ దిశ) :**తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణం కార్యకర్తలేనని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేఅన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. ఇలా అందరూ కలిసికట్టుగా భారత రాష్ట్ర సమితిని ఓడించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారని చెప్పారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన 'కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి' సభలో ఖర్గే మాట్లాడారు. "గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారు. ప్రధాని మోదీ, అమిత్‌షా అబద్ధాలు చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం అందిస్తోంది. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ.8,200 కోట్లు జమ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. గిగ్ వర్కర్ల హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకొస్తోంది. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమే. బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోంది. దేశ ఆర్థిక పరిస్థితిని ప్రధాని మోదీ చిన్నాభిన్నం చేశారు. పాకిస్థాన్‌తో యుద్ధం చేయాలని 'ఆపరేషన్ సిందూర్'కు రాహుల్‌గాంధీతో పాటు కాంగ్రెస్ కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చింది. మరి మోదీ ఎందుకు యుద్ధాన్ని మధ్యలోనే ఆపేశారు? అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేయగానే యుద్ధం ఆపేశారు.. కానీ ఆ విషయంపై ప్రధాని నోరు విప్పరు. గతంలో అమెరికా బెదిరించినా ఇందిరాగాంధీ భయపడలేదు. దేశం కోసం ఇందిర, రాజీవ్‌గాంధీ ప్రాణాలు అర్పించారు. భాజపా, ఆర్ఎస్ఎస్ నుంచి ఒక్కరైనా ప్రాణాలు అర్పించారా? మణిపుర్ ఈ దేశంలో భాగం కాదా? ఇప్పటి వరకు ప్రధాని 42 దేశాలు తిరిగారు.. కానీ మణిపుర్ వెళ్లడానికి మాత్రం మనసు రాలేదు. ఆ రాష్ట్ర అంశంపై ఒక్కసారి కూడా ఆయన పెదవి విప్పలేదు. రాహుల్‌గాంధీ, నేను మణిపుర్ వెళ్లాం.. మోదీ మాత్రం వెళ్లలేదు. మణిపుర్ ఈ దేశంలో భాగం కాదా? మణిపుర్ వాసులు భారతీయులు కాదా? సెక్యులర్, సోషలిస్టు పదాలను ఆర్ఎస్ఎస్, భాజపా, మోదీ, అమిత్‌షా సహా ఎవరూ రాజ్యాంగం నుంచి తొలగించలేరు. మోదీజీ.. ముందు దేశ ప్రజల బాధలు వినండి.. ఆ తర్వాత విదేశాల సంగతి చూడొచ్చు. అఖిలపక్ష సమావేశానికి ప్రధాని రాలేదు.. బిహార్ ఎన్నికల ప్రచారంలో ఆయన బిజీగా ఉన్నారు" అని ఖర్గే విమర్శించారు.


## ఫోన్ ట్యాపింగ్ కేసు... మరికొందరి వాంగ్మూలం తీసుకునే చాన్స్!



దిశ, తెలంగాణ బ్యూరో: ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా పేర్కొన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా విచారణ చేపడుతున్నారు. ఇప్పటికే రెండు వందల మందికి పైగా బాధితుల నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. సిట్ అధికారులు అత్యంత గోప్యంగా హైకోర్టు న్యాయమూర్తుల వద్దకు శుక్రవారం వెళ్లి వాంగ్మూలం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లు కూడా ట్యాపింగ్ గురైన ఈ విషయంలో హైకోర్టు న్యాయమూర్తులు ఆగ్రహం కూడా వ్యక్తం చేశారు. కొందరూ మహిళ న్యాయమూర్తులకు చెందిన ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయనే విషయం సంచలనం అయింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ అధికారులు ఇంకా చాలామంది ప్రముఖులను విచారించాల్సి ఉంది.

## బనకచర్లతో ఎపి నీళ్ళు దోచుకుపోతే చూస్తూ ఊరుకోం:హరీష్ రావు

**హైదరాబాద్, జూలై 04, (తెలంగాణ దిశ) :** తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడేది బీఆర్ఎస్ పార్టీ అని ఆ పార్టీ నేత హరీష్ రావు పేర్కొన్నారు. 2005లో పోలవరం, పోతిరెడ్డిపాడు, పులిచింతల వంటి ఏపీ అక్రమ ప్రాజెక్టులను నిరసిస్తూ 20ఏళ్ల క్రితం ఇదే రోజున మంత్రి పదవులకు రాజీనామాలు చేశామని హరీష్ రావు గుర్తు చేసుకున్నారు. ఈ ప్రాజెక్టులు తెలంగాణ ప్రాంతానికి నీటి హక్కులను కాలరాస్తాయని ఆరోపిస్తూ, కేసీఆర్ ఆదేశాల మేరకు రాజీనామాలు చేశామని అన్నారు. ఈ సంఘటన తెలంగాణ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిలిచిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో.. ఆంధ్రప్రదేశ్ బనకచర్ల పేరిట గోదావరి నీళ్ల దోపిడి చేస్తానంటే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు.నాడైనా, నేడైనా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీసే ఏ కుట్రలనైనా తమ పార్టీ సహించదని పేర్కొన్నారు. పదవులకు రాజీనామాలు చేయడం మాత్రమే కాదు, పేగులు తెగేదాకా కొట్లాడతామని, తెలంగాణకు అన్యాయం జరగకుండా కాపలా ఉంటామని, కంటికి రెప్పలా ఉండి కాపాడుకుంటామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుకు తోడ్పాటు అందిస్తున్నారని ఆరోపిస్తూ.. ప్రాంతేతరుడు ద్రోహం చేస్తే పొలిమేర దాకా తరిమికొడతామని, ప్రాంతంవాడే ద్రోహం చేస్తే ప్రాణంతోనే పాతర వేస్తామని హెచ్చరించారు. ఈ సంఘటన తెలంగాణ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిలిచిందన్నారు. నీళ్లు, నిధులు,



నియామకాలు నినాదంతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో.. ఆంధ్రప్రదేశ్ బనకచర్ల పేరిట గోదావరి నీళ్ల దోపిడి చేస్తానంటే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు.నాడైనా, నేడైనా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీసే ఏ కుట్రలనైనా తమ పార్టీ సహించదని పేర్కొన్నారు. పదవులకు రాజీనామాలు చేయడం మాత్రమే కాదు, పేగులు తెగేదాకా కొట్లాడతామని, తెలంగాణకు అన్యాయం జరగకుండా కాపలా ఉంటామని, కంటికి రెప్పలా ఉండి కాపాడుకుంటామని వెల్లడించారు.

## కేరళలో మళ్లీ నిపా వైరస్ కలకలం..




తిరువనంతపురం: కేరళలో మళ్లీ నిపా వైరస్‌కలకలం రేపుతున్నది. ఇద్దరు వ్యక్తుల్లో నిపా వైరస్ లక్షణాలు గుర్తించారు. దీంతో ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మూడు జిల్లాల్లో అలెర్ట్ ప్రకటించారు. కోజికోడ్, మలప్పురంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించగా రెండు అనుమానిత నిపా కేసులు వెలుగులోకి వచ్చాయి. మలప్పురం, పాలక్కాడ్ జిల్లాలకు చెందిన వ్యక్తుల నమూనాలను పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపారు.కాగా, కేరళలో మరోసారి నిపా వైరస్ వ్యాప్తిపై ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ శుక్రవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. కోజికోడ్, మలప్పురం, పాలక్కాడ్ జిల్లాల్లో ఆరోగ్యపరంగా హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. కాంటాక్ట్ ట్రేసింగ్, రోగ లక్షణాల గుర్తింపుతోపాటు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి ప్రాంతంలో 26 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

## గాంధీనగర్ లో 12న బొడ్రాయి పండుగ, 13న బోనాలు, 14న ఫలహారపు బండి ఊరేగింపు





**కాప్రా, జూలై 04, (తెలంగాణ దిశ) :** కాప్రా గాంధీనగర్ లో ఈనెల 13న శ్రీశ్రీశ్రీ మైసమ్మ పోచమ్మ విజయ దుర్గమ్మ బోనాల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా 12న బొడ్రాయి పండగ, 14న ఫలహారపు బండి ఊరేగింపు నిర్వహించుటకు బస్తీ పెద్దలు, గాంధీనగర్ వెల్ఫేర్, యూత్ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో శుక్రవారం తీర్మానించారు. బోనాల ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. మహేష్, సభ్యులు ఎమ్. భిక్షపతి, జి. కృష్ణ, ఎన్. కుమార్, జి. సత్తయ్య, ఎన్ దశరథ్, నరేందర్, ఎమ్ ముత్యాలు, గాంధీనగర్ యూత్అసోసియేషన్ అధ్యక్షులు జి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జి. నర్సింగ్ రావ్, కార్యదర్శి డి. ప్రభాకర్, కోశాధికారి జి. రాజు, ప్రతినిధులు కురునెల్లి వెంకట్ పాల్గొన్నారు.

### ఎల్ బి నగర్ తో పాటు మేడ్చల్ జిల్లాలో

## 28 కోర్టులు మంజూరు

కుషాయిగూడ, జులై 04, (తెలంగాణ దిశ) :మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాతో పాటు ఎల్ బి నగర్ లకు 28 కోర్టులను మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి ఆర్. తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో కుషాయిగూడ జిల్లా కోర్టు కాంప్లెక్స్ కు రెండు ఫ్యామిలీ కోర్టులు, రెండు అదనపు జిల్లా కోర్టులు, మరో నాలుగు అదనపు మేజిస్ట్రేట్ కోర్టులు మంజూరు చేసినట్లు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేవూరి అమరేందర్ రెడ్డి తెలిపారు. కోర్టులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.




### టిడిపి నేత కందికంటి అశోక్ కుమార్ గౌడ్‌కు

## స్వదేశీ ఆగమన శుభాకాంక్షలు



ఉప్పల్, జూలై 04, (తెలంగాణ దిశ) :విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన తెలుగుదేశం పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ను శుక్రవారం పలువురు పారిశ్రామికవేత్తలు, టిడిపి నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి స్థానిక సంస్థలపై చర్చించారు. కుషాయిగూడ పారిశ్రామిక వేత్తలు హరిత ఇంజనీరింగ్ వాసిరెడ్డి శివ ప్రసాద్, ధరణి రాక్ డ్రిల్స్ పోలేపల్లి కొండలరావు, ఎన్ పి ఇంజనీరింగ్ చనుమోలు నాగభూషణం (యన్ పి బోస్), హిందూస్తాన్ బోర్ వెల్స్ గుంటూరు శ్రీనివాసరావు, అశోక ఇంజనీరింగ్ మచ్చ అశోక్ గౌడ్, పక్రృతి శ్రీనివాస్ యాదవ్ (శేషు అన్న), సర్వోమాక్స్ (బాలాజీ శ్రీను) గరికపాటి శ్రీనివాసరావు, వీరవల్లి శేఖర్, భువనగిరి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్, మేడ్చల్ నియోజక వర్గం పరిశీలకుడు గడ్డమీది రాములు యాదవ్ ఉప్పల్ అడ్ హక్ కమిటి మెంబర్ నీరుకొండ సతీష్ బాబు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం. శివానంద్, ఉప్పల్ డివిజన్ మాజీ అధ్యక్షుడు టిక్కా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు నాగారంలో విద్యుత్ సరఫరాలో

## అంతరాయం కలిగే ప్రాంతాలు

**నాగారం, జూలై 04, (తెలంగాణ దిశ) :**అయ్యప్ప కాలనీ ఫీడర్ పరిధిలో 33/21 కెవి చక్రిపురం సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాల అంతరాయం కలుగుతుందని నాగారం విద్యుత్ ఏఈ ఎ. రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ కారణంగా నాగారం మునిసిపాలిటీ ఆఫీస్ ఏరియా, దత్తాత్రేయ నగర్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందన్నారు.

అదేవిధంగా 11 కెవి బాబు రెడ్డి నగర్ కాలనీ ఫీడర్ 33/11 కెవి చక్రిపురం పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12. 30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. ఈ కారణంగా శిల్పా నగర్, న్యూ మోడీ అపార్ట్ మెంట్, లావణ్య ఎన్ క్లేవ్, ప్రగాథి ఎన్ క్లేవ్, చక్రరు ఎన్ క్లేవ్, బాబురెడ్డి కాలనీ, లక్ష్మి నగర్, అన్నమయ్య కాలనీ, శివ సాయి ఎన్ క్లేవ్, ఎస్సీ కాలనీ, బిబిసి కాలనీ, భగ్యా నగర్ కాలనీ, వెంకట్ రెడ్డి కాలనీ, సాయి వెంకటాద్రి కాలనీ, సంఘమిత్ర కాలనీ, మల్లికార్జున నగర్, శివ సాయి ఎన్ క్లేవ్, విజ్ఞాన్ స్కూల్ లేన్ ఏరియా, లోటస్ కాలనీలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

11 కెవి సత్యనారాయణ నగర్ ఫీడర్ పరిధిలోని 33/11కెవి నాగారం సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా సాయి శ్రీజా ఎన్ క్లేవ్, మాదిరెడ్డి మల్లా రెడ్డి కాలనీ, తూర్పు గాంధీ నగర్, పశ్చిమ గాంధీ నగర్, రవీంద్ర నగర్, గోపి కృష్ణ కాలనీ, సాయి సంజీవ నగర్, సాయి దుర్గానగర్, అరవింద్ నగర్, మణి ఎన్ క్లేవ్, ఎస్ ఎల్ ఎన్ కాలనీ, తివారి ఎన్ క్లేవ్, సిఎస్ఆర్ గార్డెన్, హనుమాన్‌నగర్‌లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుం దని తెలిపారు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.




### కవ్వాల అడవుల్లో చెట్ల నరికివేత..

## చోద్యం చూస్తున్న అటవీ అధికారులు

**(తెలంగాణ దిశ) :** జన్నారం, : అటవీ అధికారుల నిర్లక్ష్యంతో విలువైన టేకు కలపను మూకుమ్మడిగా రంపంతో కోసి, కొన్ని కలపను దుంగలను వదిలివేసి, మరి కొన్ని కలప దుంగలను స్మగ్లర్లు కొంతమంది అటవీ అధికారుల అండదండలతోనే ఇతర ప్రాంతాలకు తరలించినట్లు ఆరోపణలున్నాయి. సుమారు 10 టేకుచెట్ల కలప విలువ సుమారు రూ.2 లక్షలు ఉంటుందని బోగట్ట. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల టైగర్ రిజర్వ్ మంచిర్యాల జిల్లా జన్నారం అటవీ డివిజనల్ పరిధిలోని ఇందనపల్లి రేంజు కవ్వాల సెక్షన్, అటవీ బీట్ లోని బోడగుట్ట ప్రాంతంలో మూకుమ్మడిగా పలు టేకు చెట్లను కలప స్మగ్లర్లు రంపంతో కోసి దుంగలుగా తయారుచేసి తరలించినట్లు సమాచారం.ఆంధ్రప్రభకు ఓ వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు బుధవారం ఉదయం ఫోటోలను సేకరించింది. కవ్వాల అటవీ బీటులోని బోడగుట్ట అటవీ ప్రాంతంలో ముకుమ్మడిగా సుమారు 10 విలువైన టేకు చెట్లను కలప స్మగ్లర్లు నరికి వేసినట్లు,ఆ కలప విలువ రూ.2 లక్షలు ఉంటుందని సమాచారం.గతంలోనూ ఇదే అటవీ ప్రాంతంలో రహదారి కోసం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కొంతమంది విలువైన టేకు చెట్లను నరికి వేశారు. ఆ తరుణంలో ఆ ప్రాంతానికి వెళ్లిన అప్పటి కవ్వాల ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ గుండెపోటుకు గురై మృతిచెందారు.కొంతమంది అటవీ అధికారుల అండదండలతో అదే ప్రాంతంలో మళ్లీ కలప స్మగ్లర్లు టేకు చెట్లను నరికి వేసినట్లు సమాచారం.ఆ టేకు చెట్ల కలుప విలువ సుమారు రూ.2లక్షలు ఉంటుందని తెలిసింది.

## మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రోశయ్య సేవలు చిరస్మరణీయం

### తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు



**హైదరాబాద్, జూలై 04, (తెలంగాణ దిశ) :**దివంగత ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు.స్వర్గీయ ముఖ్యమంత్రి రోశయ్య 92వ జయంతి సందర్భంగా శుక్రవారం ఎల్బీ స్టేడియంలో ఆయన చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, వివిధ శాఖలకు మంత్రిగా రోశయ్య చేసిన సేవలను కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కొరకు చివరి శ్వాస వరకు కట్టుబడి ఉన్న రోశయ్య జీవితం వర్తమానం రాజకీయ నాయకులకు ఆదర్శమని అన్నారు. పార్టీలకతీతంగా ఆయనకు అన్ని పార్టీల్లో అభిమానులు ఉన్నారని,అన్ని రకాల సిద్ధాంతాల వారు ఆయనను అభిమానిస్తారని ఆయన అన్నారు. అన్ని శాఖలపై ఆయనకు ఉన్న పట్టు, విషయ పరిజ్ఞానం రాష్ట్రానికి క్లిష్ట పరిస్థితిలో ఉపయోగపడిందని అన్నారు. దివంగత రోశయ్య జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సోనీ బాలాదేవి డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, రవీందర్, అనిత, అసిస్టెంట్ డైరెక్టర్ కళ్యాణి కె.వి భట్టార్, పిఆర్ఓ కాలేరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జై జవాన్ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ షట్టర్లకు నోటీసులు

### - నిబంధనల ప్రకారం షాపులను వేలం వేయండి..!!-

### జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, కాప్రా డీసీకి ఎస్టేట్ లేఖ








**ఏఎస్ రావునగర్, జూలై 04, (తెలంగాణ దిశ) :** జిహెచ్ఎంసి ఎస్టేట్ విభాగం అడిషనల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఏఎస్ రావు నగర్ డివిజన్ జై జవాన్ కాలనీలోని షాపింగ్ కాంప్లెక్స్ లోని 10 షటర్లకు జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. అడిషనల్ కమిషనర్ జారీ చేసిన నోటీసు కాపీని శుక్రవారం జిహెచ్ఎంసి అధికారులు సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ కు అందజేశారు. రెండు రోజుల క్రితం అడిషనల్ కమిషనర్ షాపింగ్ కాంప్లెక్స్ ను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని జిహెచ్ఎంసి ఎల్బి నగర్ జోనల్ కమిషనర్, కాప్రా డీసీలకు లేఖ రాసిన విషయం విధితమే. ఇదిలా ఉండగా తాడూరి గగన్ కుమార్ మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో జరిగిన ప్రజావాణిలో చేసిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించి ఈ మేరకు లేఖలు రాశారు. అధికారులకు సమర్పించిన వినతి పత్రంలో షాపింగ్ కాంప్లెక్స్ లోని 10 మడిగలకు నెలకు సుమారు రూ. 60 వేల ఆదాయం జిహెచ్ఎంసి కోల్పోతుందని తాడూరు గగన్ కుమార్ వివరించారు. దీంతో స్పందించిన జిహెచ్ఎంసి ఎస్టేట్ విభాగం అడిషనల్ కమిషనర్ తక్షణమే షాపింగ్ కాంప్లెక్స్ స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించింది. ప్రభుత్వ ఉత్తర్వులు 25 ప్రకారం తక్షణమే షాపింగ్ కాంప్లెక్స్ ను స్వాధీనం చేసుకోవడంతోపాటు బహిరంగ వేలం వేయాలని నోటీసులో పేర్కొన్నారు. ఇందుకోసం తక్షణమే జిహెచ్ఎంసి ఎస్టేట్ వింగ్ ను సంప్రదించాలని సూచించారు.తాడూరి గగన్ కుమార్ మాట్లాడుతూ షాపింగ్ కాంప్లెక్స్ స్వాధీనం చేసుకోవడంలో అధికారులు అలసత్వం ప్రదర్శించడం తగదన్నారు. ఇప్పటికైనా తక్షణమే షాపింగ్ కాంప్లెక్స్ ను స్వాధీనం చేసుకుని షాపులను బహిరంగవేలం ద్వారా అద్దెకు ఇవ్వాలని కోరారు.

### ఆత్మీయ సమ్మేళనానికి

## తరలిన ఉప్పల్ కాంగ్రెస్ శ్రేణులు

### పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లిన నాయకులు కార్యకర్తలు తరలింపు





**ఉప్పల్, జులై 04, (తెలంగాణ దిశ) :**జై బాపు, జై భీం, జై సంవిధాన్ అభి యాన్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని ఎల్ బి స్టేడియంలో శుక్రవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి ఉప్పల్ నియోజకవర్గం నుంచికాంగ్రెస్ శ్రేణులు భారీసంఖ్యలో తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు బస్సులలో సభకు తరలించారు. ఈ సందర్భంగా వార్డు, గ్రామ కమిటీ అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు.ఈ బహిరంగ సభలో మల్లికార్జున కార్గే తోపాటు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మట్టి విక్రమార్క తదితర మంత్రులు ప్రసంగించారు. జాతీయ అధ్యక్షు లు తొలిసారిగా ఖర్గే రాష్ట్రానికి వచ్చిన సందర్భంగా భారీగా తరలి వెళ్లినట్లు ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. గ్రామ, వార్డు కమిటీలను ఒక జాతీయ అధ్యక్షులు కలుసుకోవడం చారిత్రాత్మకమన్నారు.

### ఆత్మీయ సమ్మేళనానికి తరలిన

## కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ శ్రేణులు





**కుత్బుల్లాపూర్, జూలై 04, (తెలంగాణ దిశ) :**కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుల సమ్మేళన సభకు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం లాల్ బహదూర్ స్టేడియానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో రాజ్యంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ, పట్టణ స్థాయి కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళన భారీ బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి 40 బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్, బ్లాక్ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, అనుబంధ సంఘాలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.

# సంపాదకీయం

## అప్రకటితం -అంతకన్నా ప్రమాదం ! -

ఎమర్జెన్సీ యాభయ్యవ వార్షికంపై జాతీయ స్థానిక పత్రికలలో, చానళ్లలో వ్యాసాలు, వ్యాఖ్యలు ముంచెత్తుతున్నాయి. అయితే అదేదో గడిచిపోయిన గండం లాగా చెప్పుకుని, అప్పటి పాలక వర్గ నేతలను, చేతలను విమర్శించి వర్తమానాన్ని విస్మరిస్తే అంతకన్నా పొరపాటు ఉండదు. ఎమర్జెన్సీ లేదా అత్యవసర పరిస్థితి యాభయ్యేళ్ల పూర్తిని గుర్తు చేసుకోవడానికి రెండు బలమైన కారణాలు కనిపిస్తాయి. మొదటిది–స్వతంత్ర భారత చరిత్రలో ప్రజాస్వామ్యంపై తొలి అతి పెద్ద దాడి అదే గనక. రెండవది–ఎమర్జెన్సీ విధించిన ప్రధాని ఇందిరా గాంధీ తర్వాత అతి శక్తివంతుడుగా ఇంకా బలిష్టుడుగా కీర్తనలందుకునే మోడీ ప్రస్తుత ప్రధానిగా వున్నారు గనక. ప్రతి చారిత్రిక ఘట్టం, కీలక పాత్రధారులు రెండుసార్లు ప్రత్యక్షమవుతారన్న హెగెల్ మాటను కాస్త సవరిస్తూ "చరిత్ర పునరావృతమవుతుంది, మొదటిసారి విషాదాంతంగా రెండవసారి బూటకంగా" అంటాడు మార్క్స్. "చరిత్రను మర్చిపోయేవారు దాన్నే పునరావృతం చేసి బలికాక తప్పదు" అంటాడు స్పానిష్ అమెరికన్ రచయిత జార్జి శాంటియానా. అయితే మోడియాగా పేరొందిన బడా మీడియాలో మార్మోగుతున్న ఎమర్జెన్సీ చర్చలో అత్యధిక భాగం అందుకు భిన్నంగా ఉండటంలో ఆశ్చర్యం ఏముంది? ఎమర్జెన్సీ 50 ఏళ్లు అన్నప్పుడు ఇందులో తాజా భాగమైన గత పదకొండేళ్ల మోడీ రాజ్ గురించి తులనాత్మక ప్రస్తావన రావటం లేదు. రాకపోవడం యాదృచ్ఛికం కూడా కాదు. అసలు ఈ తతంగాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తున్నదీ, నియంత్రిస్తున్నదీ మోడీ రాజ్ అయినప్పుడు అంతకన్నా భిన్నంగా ఎలా వుంటుంది? ఎమర్జెన్సీ నేపథ్యం అమలు అనుభవాలపై చాలా వివరాలు వచ్చాయి కనుక పునశ్చరణ అనవసరం. సరిగ్గా ఈ సందర్భంగానే ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబలే రాజ్యాంగ పీఠిక నుంచి లౌకిక తత్వం, సామ్యవాదం అనే పదాలను తొలగించాలని మరోసారి ప్రతిపాదించటం చూస్తే ప్రస్తుత తతంగం ఉద్దేశమేమిటో ఇట్టే తెలిసిపోతుంది. ఎమర్జెన్సీ నిస్సందేహంగా ప్రజాస్వామ్యానికి ఒక పీడకల. అది గతానికి సంబంధించిన చర్చగా మారిపోతే అప్పుడు ప్రయోజనం ఉండదు. దానికి ముందు, తర్వాత జరిగిన జరుగుతున్న పరిణామాలను కూడా సవ్యంగా గ్రహిస్తేనే ఈ చర్చ ప్రయోజనం నెరవేరుతుంది. నాడు ఇందిరా గాంధీ నిరంకుశ పోకడలు, ఎమర్జెన్సీ పేరిట పౌర హక్కులపై దాడి, నిర్బంధకాండ ఇవన్నీ తప్పక చెప్పుకోవాల్సిందే. బీహార్‌లో జయప్రకాష్ నారాయణ ఉద్యమం, ఇందిరా గాంధీ ఎన్నిక రద్దు ఈ రెండు అంశాలను ప్రస్తావించిన తర్వాత అరెస్టుల పర్వానికి రావడం మీడియాలో ఎక్కువమంది చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్, జనసంఘ్, అలాగే స్వతంత్ర పార్టీ వంటి మితవాద రాజకీయ నేపథ్యం గల నాయకులతో పాటు అప్పటి నక్సలైట్ కార్యకర్తల అరెస్టుల కథనాలూ, జ్ఞాపకాలూ దర్శనమిస్తున్నాయి. కానీ వీరంతా దాటేస్తున్న కీలకమైన మిస్సింగ్ లింక్స్ ఏమిటి? శ్రీమతి గాంధీ నిర్ణయంతో 352వ అధికరణం కింద రాష్ట్రపతి ఫకృద్దీన్ అలీ అహ్మద్ 1975 జూన్ 25 అర్ధరాత్రి అత్యవసర పరిస్థితి ప్రకటించితే జులై 21న లోక్‌సభలో దాన్ని చట్టబద్ధం చేస్తూ తీర్మానం తీసుకొచ్చారు. ఆ చర్చ ప్రారంభించింది, తీవ్ర నిరసనలతో అత్యవసర పరిస్థితిని సభలో మొదట ఎండగట్టింది సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎ.కె.గోపాలన్. గోపాలన్ ప్రసంగం సైక్లోస్టయిల్ కాపీ అప్పుడు అజ్ఞాతంలో వున్నవారు కూడా గొప్ప ప్రేరణగా భావించారు. ఈ మాట కూడా కొంతమంది రాశారు కానీ గోపాలన్ నాటి సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు అన్న ప్రస్తావనే రావడం లేదు. 1971లో కూడా ఇందిర గాలిని తట్టుకుని నిలబడిన ఏకైక పార్టీ సిపిఎం. 1971లో లోక్‌సభలో సిపిఎం కు 25 స్థానాలు ఉంటే జనసంఘ్‌కు వాజ్‌పేయితో సహా 11 స్థానాలు ఉన్నాయి. గత రెండు రోజులుగా ప్రజాశక్తి వ్యాసాల్లో రాసినట్టు 1972 పశ్చిమ బెంగాల్ ఎన్నికల రిగ్గింగ్ నిరంకుశ పాలనకు సంకేతమని సిపిఎం ఇచ్చిన హెచ్చరిక కొంతవరకూ జయప్రకాశ్ నారాయణ తప్ప మరే పాలక పార్టీ చెవికెక్కించుకోలేదు. ఆ పర్యవసానాలను దేశం ఎమర్జెన్సీ రూపంలో అనుభవించాల్సి వచ్చింది. ఇన్ని దశాబ్దాల తర్వాత కూడా బడా పత్రికలు, లౌకిక పాలక పార్టీల నేతలు నాటి పరిణామాల్లో ప్రధాన వామపక్షమైన సిపిఎం పాత్రను విస్మరించటం గమనార్హం. ఎమర్జెన్సీ కాలంలో సిపిఎం కీలక శక్తిగా ఉన్న చోట్ల సమరశీల కార్యకర్తలు దొరికిన మేరకు పోలీసులు అరెస్టు చేశారు. కాకపోతే తనది అభివృద్ధి నిరోధక ఫాసిస్టు శక్తులపై పోరాటమని చెప్పుకోవడం కోసం ఇందిరా గాంధీ ఆ తర్వాత కొన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. అంతమాత్రాన శ్రీమతి గాంధీ నిరంకుశత్వాన్ని తానే ఓడించినట్టుగా ఆర్ఎస్ఎస్, బిజెపిలు ఊరేగడం చెల్లుబాటయ్యేది కాదు. ఆర్ఎస్ఎస్ కీలక నేత దత్తాత్రేయ దేవరస్ ప్రధానికి జైలు నుంచి లేఖలు రాసి మద్దతు ప్రకటించినప్పటికీ, ఆ లేఖలు పరిణామాలు విస్తారంగా అందుబాటులో ఉన్నప్పటికీ బడా మీడియా వాటిని ఎందుకు ప్రముఖంగా చర్చకు పెట్టడం లేదు? అప్పట్లో ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ మారు వేషాల కథలతో తెచ్చిన పుస్తకాలకు పెద్ద ప్రచారం వస్తున్నదే కానీ సిపిఎం ప్రజా సంఘాలు క్రమపద్ధతిలో ఆ నిరంకుశత్వంపై చేసిన పోరాటాలు, ఉద్యమాలు, తెచ్చిన సాహిత్యం గురించి చెప్పడంలేదే? ప్రజాశక్తి వారపత్రికగా అప్పట్లో నిర్వహించిన రాజకీయ పాత్ర అమోఘమైనది. ప్రభుత్వాన్ని పొగిడేందుకై వచ్చే కథనాలనే వ్యంగ్య శీర్షికలతో ఇచ్చేది. మోటూరు హనుమంతరావు 'అంజి' పేరుతో ఆ రోజులలో 'రాజు వెడలె' అంటూ సంజరు గాంధీ ఆర్భాటంపై రాసిన వ్యంగ్య రచన ఎంతో ఆకర్షించింది. అదే తరహాలో వడ్లమూడి నాగేశ్వరరావు 'రావే రావే రంగీ' పేరిట నృత్య నాటిక రాస్తే ఎమర్జెన్సీలోనే 1976 మే లో విజయవాడలో ప్రజానాట్య మండలి పునరుద్ధరణ సదస్సులో ప్రదర్శించడం ఇంకా గుర్తుంది. ప్రజాశక్తి సెన్సార్ ఆంక్షలను కూడా తట్టుకుని వ్యంగ్య రూపంలో చాకచక్యంగా విలువైన సమాచారాలిస్తూ నిజంగానే ఒక కరదీపికగా పనిచేసింది. ప్రజాస్వామ్యం కోసం పోరాటంలో ప్రజాశక్తి ప్రజా కళలు ఆ విధంగా గొప్ప పాత్ర వహించాయి. త ఇవన్నీ గతానికి సంబంధించినవి అనుకుంటే ఇప్పుడు జరుగుతున్న తీవ్ర పరిణామాలైనా మాట్లాడుతున్నదా బడా మీడియా? పత్రికలపై నాటి సెన్సార్, పౌర హక్కుల సస్పెన్షన్ ఘోరమైనవే కానీ ఇప్పుడు కూడా డజన్ల మంది జర్నలిస్టుల పైన దాడులు, మూసివేతలు, అరెస్టులు లేవా? అప్పుడు నిర్బంధానికి గురై ఇప్పుడూ వెంటాడబడుతున్న ప్రబీర్ పుర్కాయస్థ లాంటి వాళ్లను ఎందుకు ముందుకు తేవడం లేదు?

## భూ భారతి, రేషన్ కార్డులు, ఎల్ఆర్ఎస్

# పెండింగు పనులను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి






**మేడ్చల్ కలెక్టరేట్, జూలై 04, (తెలంగాణ దిశ) :** భూ భారతి, రేషన్ కార్డులు, ఎల్ఆర్ఎస్ పెండింగు పనులను త్వరితగతిన పరిష్కరించాలని, అవసరమైన చోట మీ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తహసీల్దార్లను, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూ భారతి, రేషన్ కార్డులు, ఎల్ఆర్ఎస్ అంశాలపై నిర్వహించిన సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డిలతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మండలాల, మున్సిపాలిటిల వారిగా భూ భారతి, రేషన్ కార్డులు, ఎల్ఆర్ఎస్ పెండింగ్ కు గల కారణాలను తహాసీల్దార్లను, మున్సిపల్ కమిషనర్లను అడిగి తెలుసుకున్నారు. భూ వివాదాలకు సంబంధించిన కోర్టు కేసులను, లిటిగేషన్ లో ఉన్న ప్రభుత్వ భూముల ఫిజికల్ పొజిషన్ పరిశీలించి తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. భూ భారతిలో వచ్చిన దరఖాస్తులను తిరస్కరణకు గల కారణాలను తెలుపుతూ నివేదికలు పంపాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ భూములను కబ్జాకు గురి కాకుండా కాపాడాలని తహసీల్దార్లను ఆదేశించారు. అదే విధంగా జిల్లాలో ఎక్కువగా పెండింగ్ ఉన్న రేషన్ కార్డుల గురించి కలెక్టర్ ఆరా తీసారు. త్వరితగతిన రేషన్ కార్డులు పరిశీలించి అర్హులైన వారికి మంజూరు చేయాలని కలెక్టరు సూచించారు. జిల్లాలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహిస్తూ ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించిన వారికి ప్రొసిడింగ్స్ అందించాలని ఆదేశించారు. అవసరమైన వాటికి క్షేత్ర స్థాయి పర్యటనలు నిర్వహించాలని సూచించారు. సమస్యాత్మకంగా ఉన్న దరఖాస్తులకు సంబంధించిన వివరాలను తనకు అందించాలని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు కూడా చాలా వరకు పెండింగ్ లో ఉన్నయని, వాటిని కూడా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మండలాల, మున్సిపాలిటీల వారిగా తహాసీల్దార్లకు, మున్సిపల్ కమీషనర్లకు సమస్యలను పరిష్కరించేందుకు తగు సలహాలను సూచనలను కలెక్టరు అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ,లా ఆఫీసర్ చంద్రావతి, ఆర్డీవోలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, తహాసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పటేల్ కుంట చెరువు సుందరీకరణకు చర్యలు

### గుర్రపు డెక్క... లార్వా నిర్మూలనకు డ్రోన్ సహకారంతో స్ప్రే.....

#### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





**నాచారం, జూన్ 4 : (తెలంగాణ దిశ) :** పటేల్ కుంట చెరువులోకి మురుగునీరు చేరకుండా పైపులైన్ ఏర్పాటు చేయడంతో పాటు పనులు పూర్తి కాగానే చెరువు శుద్ధికి చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చెరువు ప్రాంగణంలో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ తో కలిసి ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. పటేల్ కుంట చెరువులో పేరుకు పోయిన గుర్రపు డెక్క కారణంగా దోమల సమస్య అధికమవుతూ వర్షాకాలం సీజన్లో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్, బాబానగర్, ఎర్రకుంట, రామ్‌రెడ్డి నగర్ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ పాటిల్, అడిషనల్ కమిషనర్ పంకజలతో పాటు ఎల్ బి నగర్ జోన్ సీనియర్ ఎంటమాలజిస్ట్ మాధవ రెడ్డిలతో మాట్లాడారు. చెరువులోని గుర్రపు డెక్కను తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకున్న డ్రోన్ యంత్రంతో చెరువులో ఎంఎల్ఓ స్ప్రే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంఎల్ఓ ఆయిల్ స్ప్రే తో గుర్రపు డెక్క ఎండి పోయి నశించే అవకాశం ఉందని, దాంతో దోమల లార్వా చనిపోతుందని కాప్రా సర్కిల్ ఎంటమాలజిస్ట్ డి. రమేష్ ఎమ్మెల్యేకు వివరించారు. హెచ్ఎంటీ చెరువు మాదిరిగా పటేల్ కుంట చెరువును కూడా సుందరీకరించేందుకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. వాకింగ్ ట్రాక్, వీధి దీపాల ఏర్పాటుతో ప్రజలకు సాయంకాల వేళ విహారానికి అనువుగా మార్చుతామని హామీ ఇచ్చారు. మరో వారం రోజుల్లో ఎఫ్ టిసి యంత్రాన్ని చెరువులోకి తీసుకురాగానే మిగిలిన డెక్క పూర్తిగా తొలగిస్తామని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జీ రాగిరి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజన్ శేఖర్, ఎల్బీనగర్ జోన్ సీనియర్ ఎంటమాలజీ మాధవ రెడ్డి, కాప్రా సర్కిల్ ఏఈ డి రమేష్, ఫాగింగ్ సూపర్వైజర్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఊరేగింపులో డీజే లకు అనుమతి లేదు




**కుషాయిగూడ, జూలై 04, (తెలంగాణ దిశ) :** బోనాల పండుగను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించాలని కుషాయిగూడ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎల్. భాస్కరరెడ్డి సూచించారు. శుక్రవారం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో రాబోయే బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాల కమిటీలతో సమావేశం నిర్వహించారు. ఉత్సవాలను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని సూచించారు. ఇందు కోసం నిర్వాహకులకు తగిన సలహాలు, సూచనలు చేశారు. బోనాల ఊరేగింపు సమయంలో డీజే లకు అనుమతి లేదని స్పష్టం చేసారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో కుషాయిగూడ డిఐ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్ స్పెక్టర్లు ఎన్. సుధాకర్ రెడ్డి, ఎన్. వెంకన్న, సిహెచ్. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల పంపిణీపై ప్రత్యేక నిఘా



**కెరమెరి,(తెలంగాణ దిశ) :4 :** ఎరువుల పంపిణీలో అక్రమాలు జరగకుండా ఇప్పటి నుంచే ప్రత్యేక నిఘా పెడుతామని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ అన్నారు. హాకా సెంటర్ల అక్రమాలపై 'నమస్తే తెలంగాణ'లో వస్తున్న వరుస కథనాలపై ఆయన స్పందించి కెరమెరిలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. రికార్డులను క్షుణంగా పరిశీలించారు. డీఏవో మాట్లాడుతూ రైతులకు ఎరువుల పంపిణీ చేసేందుకు హాకా కేంద్రంతో పాటు పీఏసీఎస్, డీసీఎంఎస్, ఆగ్రో కేంద్రాలు ఉన్నాయన్నారు.ప్రతి కేంద్రంలోనూ ప్రభుత్వం సూచించిన ధరలకే రైతులకు ఎరువులు అందించాలని, అధిక ధరలకు విక్రయించినా, అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో ఎరువుల కొరత లేదని, ఇప్పటికే 400 మెట్రిక్ టన్నుల ఎరువులు అందాయని, ఇంకా అవసరమైనన్ని ఎరువులు అందించేలా చూస్తామన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రతీ ఎకరాకు కావాల్సిన ఎరువు అందేలా చూస్తామని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఏడీఏ వెంకటి, మండల వ్యవసాయాధికారి యుగంధర్ ఉన్నారు.

# సైబర్ మోసాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### 90 మంది బాధితులకు రూ.15,23,484 విలువ గల కోర్టు ఆర్డర్ల పంపిణీ





**కుషాయిగూడ, జూలై 04, (తెలంగాణ దిశ) :** సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కుషాయిగూడ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎల్ భాస్కర్ రెడ్డి సూచించారు. శుక్రవారంకుషాయిగూడ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 90 మంది బాధితులకు రూ.15,23,484 విలువ గల కోర్టు ఆర్డర్ల ను పంపిణీ చేశారు. అనంతరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ బాధితులు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించిన వెంటనే వారికి ధైర్యం కల్పిస్తున్నామన్నారు. అదేవిధంగా దగ్గరుండి వారిని 1930, లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. సైబర్ క్రైమ్.జీవోవి.ఇన్ వెబ్‌సైట్ లో ఆన్‌లైన్ ఫిర్యాదు చేస్తున్నామని చెప్పారు. తద్వారా సకాలంలో బాధితులు కో %ఎఎ%ల్పోయిన డబ్బును నిందితుల ఖాతాలో ఫ్రీజ్, లైన్ చేయించి, తర్వాత తగు విచారణ ద్వారా నిందితుల వివరాలు సేకరించి పోలీస్ స్టేషన్ లోని సైబర్ వారియర్స్ ద్వారా కోర్టులో బాధితుల అమౌంటు రిఫండ్ కోసం రిక్విజిషన్ లను ఫైల్ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే కుషాయిగూడ కోర్టు మెజిస్ట్రేట్ ద్వారా 90 మంది బాధితులకు కోర్టు ఆర్డర్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం కుషాయిగూడ డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అప్రమత్తతతో సైబర్ మోసాలను అరికట్టవచ్చునని అన్నారు. ఇందు కోసం తగు చర్యలు తీసుకుంటూ పోలీసులకు ఎల్లవేళలా సమన్వయంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో సబ్ ఇన్ స్పెక్టర్లు ఎన్. సుధాకర్ రెడ్డి, ఎన్. వెంకన్న, సిహెచ్. సాయిలు తదితరులు పాల్గొన్నారు.




## విచ్చలవిడిగా బ్లాక్ మార్కెట్ దందా..

**సారంగాపూర్, (తెలంగాణ దిశ) :** జూలై 4: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలో గుట్కా వ్యాపారం (%+బ్ఝు ఝుశ్రీవం%) జోరుగా సాగుతున్నది. పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎగిరి మరీ ఎక్కిరిస్తుందన్న సామెతలా తయారైంది ఇప్పుడు అక్రమ గుట్కా వ్యాపారుల తీరు. గుట్కా అమ్మగాలపై నిషేధం ఉన్నప్పటికీ సంబంధిత శాఖల అధికారుల నిఘా లేకపోవడంతో మండలంలో విచ్చలవిడిగా గుట్కా అమ్మకాలు చేపడుతూ లక్షల రూపాయల సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల కాలంలో దీనిపై అధికారులు ఎవరూ అజమాషి చేయకపోవడంతో అక్రమ వ్యాపారులు ఆడింది ఆట పాడిందే పాటగా వ్యాపారం గుట్టుగా కొనసాగుతుంది. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోని కిరాణా షాపుల్లో, పాన్ షాపులలో నిషేధ గుట్కాలను పుష్కలంగా అమ్ముతున్నారు.

# వడివడిగా వార్షిక మరమ్మతులు

## ఆర్ఎఫ్‌సీఎల్‌లో వారం రోజుల్లో ఉత్పత్తి పునరుద్ధరణ



**జూలై 04, (తెలంగాణ దిశ) :**గంగాధర:ఏపీ, తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల్లోని రైతాంగానికి యూరియా కొరత నివారణలో కీలకపాత్ర పోషిస్తున్న రామగుండం ఎరువుల కర్మాగారంలో వార్షిక మరమ్మతులు చురుగ్గా సాగుతున్నాయి. వారం రోజుల్లో యూరియా ఉత్పత్తిని పునరుద్ధరించాలనే ప్రణాళికతో అధికారులు ముందుకు సాగుతున్నారు. సాధారణంగా ఏటా నవంబరులో కర్మాగారంలో ఉత్పత్తి నిలిపివేసి అవసరమైన విభాగాల్లో మరమ్మతులు చేపడుతారు. రానున్న ఏడాదికాలంపాటు నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటారు. ఈసారి నెల ముందుగానే మరమ్మతులు మొదలు పెట్టారు. వార్షిక మరమ్మతుల ప్రణాళిక ప్రకారం ఈ నెల 23న కర్మాగా రాన్ని తిరిగి ప్రారంభించనున్నారు. 26న యూరియా ఉత్పత్తి ప్రారంభం కానుంది. దీనికి అనుగుణంగా యూరియాను తరలించేందుకు రైల్వే వ్యాగన్ల షెడ్యూలు సైతం రూపొందించారు. కేవలం 15 రోజుల్లోనే వార్షిక మరమ్మతులు పూర్తిచేసి కర్మాగారాన్ని ఉత్పత్తి దశలోకి ప్రవేశపెట్టేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రామగుండం ఎరువుల కర్మాగార ంలో 2024–25 ఆర్థిక సంవత్సరంలోని మొదటి 6 నెలలు లక్ష్యానికి చేరువలో యూరియా ఉత్పత్తి కొనసాగగా.. సుమారుగా రూ.320 కోట్ల లాభాలను ఆర్జించినట్లుగా భావిస్తున్నారు. రామగుండం వార్షిక ఉత్పత్తి లక్ష్యం12.7 లక్షల మెట్రిక్ టన్నులు కాగా.. రానున్న ఆరు నెలల్లో ఇంకా 6.35 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి కావాల్సి ఉంది. వరుసగా మూడేళ్లు లాభాలను ఆర్జించినట్లయితే సామాజిక బాధ్యతగా ( ఉంటుంది.గత రెండేళ్లు లాభాలు ఆర్జించిన ఎరువులకర్మాగారం . 2025–26 నుంచి సీఎస్సార్ నిధులతో ఈ ప్రాంతాభివృద్ధికి చర్యలు తీసుకోనుంది. ఈఆర్థిక సంవత్సరంలో గడిచినఆరు నెలల్లో 6.17 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో ఎరువుల కర్మాగారం లక్ష్యానికి చేరువలో నిలిచింది. మొదటి త్రైమాసికం(ఏప్రిల్, మే, జూన్)లో రూ.168 కోట్ల లాభాలు గడించినట్లుగా అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. రెండో త్రైమాసికం (జులై, ఆగస్టు, సెప్టెంబర్)లో లాభాలను అధికారికంగా ప్రకటించకపో యినా.. సుమారు రూ.150 కోట్ల లాభాలు వచ్చినట్లు భావిస్తున్నారు.

# నిర్వహణ లోపం.. నీరే గరళం

## ట్యాంకులు శుభ్రపరచక కలుషితం

## వ్యాధులు ప్రబలుతున్నా చర్యలు కరవు



పెద్దపల్లి :నెలలో మూడు సార్లు ట్యాంకులను శుభ్రం చేయాలనే నిబంధన లున్నా జిల్లాలో ఎక్కడా అమలు కావడం లేదు. పాత పథకాలు 352 ఉండగా మిషన్ భగీరథలో మరో 354 నిర్మించి సరఫరా చేస్తున్నారు. బ్లీచింగ్‌పౌడర్‌తో ట్యాంకులను శుభ్రం చేయాల్సి ఉండగా మొక్కుబడి తంతు కొనసాగిస్తున్నారు. ట్యాంకులకు పగుళ్లు ఏర్పడి లీకవుతున్నాయి. చాలా చోట్ల వాసన వస్తున్న నీటిని జనం తాగడం లేదు. మొత్తం 265 పంచాయతీల్లో 1,100 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారు. చెత్త తొలగింపు, మురుగుకాలువల శుభ్రతకే వీరు పరిమితమవుతున్నారు. రెండు నుంచి నాలుగు ట్యాంకులున్న పెద్ద పంచాయతీల్లో ఇబ్బందులు అధికంగా ఉంటున్నాయి. పంచాయతీలకు నెలల తరబడి నిధుల విడుదల లేక బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొంది. ట్యాంకు అడుగు భాగంలో బురద మండలకేంద్రంలో అయిదు బావులు, నాలుగు ట్యాంకులున్నాయి. మిషన్ భగీరథ జలాలు అందని బీసీ, ఎస్టీ కాలనీలకు ఊరకుంట చెరువు పక్కనున్న ట్యాంకు, బావి ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ఎప్పుడో ఒకసారి ట్యాంకును చేస్తున్నారని బీసీ కాలనీవాసులు తెలిపారు. ట్యాంకు పల్లపు ప్రాంతంలో ఉండటంతో ఎప్పుడూ నీరు నిలిచే ఉంటోంది. అందులో పందులు పొర్లుతూ అపరిశుభ్రత నెలకొంది. పంచాయతీ ఆధ్వర్యంలో తాగునీటి సరఫరా విషయమై బ్లీచింగ్, క్లోరినేషన్, ట్యాంకుల శుద్ధి, బల్క్ వాటర్ సప్లై, లీకేజీలు, ఫిర్యాదులు,
కొత్త కనెక్షన్ల పేరిట ఏడు రిజిస్టర్లు నిర్వహిస్తున్నారు. ట్యాంకును ప్రతి నెలా 1, 13, 21 తేదీల్లో శుద్ధి చేయిస్తున్నామని పంచాయతీ కార్యదర్శి రవికిరణ్ తెలిపారు. పెద్దపల్లి పురపాలికలో 9 ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. 45 రోజులకు ఒకసారి ట్యాంకులను శుభ్రం చేస్తున్నట్లు చెబుతున్నా బోర్డులపై తేదీలు రాయడం లేదు. స్థానికంగా నీటి పరీక్షలు నిర్వహించడం లేదు. కేవలం ముర్మూర్‌లోని భగీరథ పంపింగ్ కేంద్రంలో మాత్రమే నిర్వహిస్తున్నారు. కుళాయి నుంచి సరఫరా ప్రారంభమైన కొద్దిసేపటివరకు నీరు మురికిగా వస్తోంది. పట్టణంలోని పైపులైను లీకేజీలు లేని వీధులు లేకపోవడం గమనార్హం.

# మోసం కొండంత.. వసూలు గోరంత!

# సవాలుగా జీఎస్టీ అక్రమాల కేసు




**జూలై 04, (తెలంగాణ దిశ) :**కరీంనగర్: జగిత్యాల కేంద్రంగా జరిగిన జీఎస్టీ మోసం కథ ఎటూ తేల డం లేదు. వస్తు సేవల పన్ను (జీఎస్టీ) పరిధిలోని ఐటీసీ (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్) రూపంలో జరిగిన అక్రమ బాగోతం తాలూకు విచారణ ఇంకా నడుస్తూనే ఉంది. సుమారు 9 నెలల కిందట జగిత్యాలకు చెందిన జీఎస్టీ ప్రాక్టీషనర్ తప్పుడు ధ్రువపత్రాలతో బోగస్ సంస్థలను ఏర్పాటు చేసి దాదాపుగా రూ.288 కోట్ల ఆర్థిక మోసానికి పాల్పడ్డారని అధికారులు గుర్తించారు. కాగితాలపైనే సృష్టించిన పలు బోగస్ కంపెనీలకు ఆ సొమ్మును బదలాయించారు. ఈ అడ్డగోలు వ్యవహారాన్ని ఆలస్యంగా గుర్తించిన వాణిజ్య పన్నుల అధికారులు మొదట విస్తుపోయారు. తీరిగ్గా తేరుకుని బాధ్యుడిగా గుర్తించిన వ్యక్తి కార్యాలయంలో సోదాలు చేపట్టారు. పలు పత్రాలను స్వాధీనం చేసుకోవడంతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేసి అరెస్ట్ చేయించారు. తరువాత ఈ విచారణను హైదరాబాద్ నుంచి వచ్చిన వాణిజ్య పన్నుల శాఖ విజిలెన్స్ అధికారులు చేపట్టారు. తమ సంస్థలను మూసివేయమని జీఎస్టీ ప్రాక్టిషనర్ వద్దకు వచ్చిన కొందరు వ్యాపారుల ఆధార్ కార్డులను ఉపయోగించి ఆన్‌లైన్‌లో ఈ కుంభకోణానికి తెరతీసినట్లు విచారణలో గుర్తించారు. ఇలా 32 బోగస్ కంపెనీలను ఏర్పాటు చేసి సిమెంట్, ఐరన్ వ్యాపారాలు చేస్తున్నట్లు కాగితాల్లోనే నమ్మించాడు. ఆ బోగస్ సంస్థలకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ రూపంలో జమ అయిన మొత్తం డబ్బులను 302 మంది వ్యాపారులకు బదిలీ అ యినట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. తెలంగాణలోని పలు ప్రాంతా లతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన సంస్థలకు ఈ నగదు వెళ్లినట్లు గమనించారు. ఇందులో పెద్దమొత్తంలో ఒక సంస్థకు రూ.120 కోట్లు బదలాయింపు జరిగిన తీరు తెలుసుకుని అధికారులు నివ్వెరపోయారు. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఈ అక్రమంలో భాగమైన బాధ్యుడిని గుర్తించి పట్టుకున్నప్పటికీ.. పక్కదారి పట్టిన సొమ్మును తిరిగి వసూలు చేయడం అధికారులకు తలకు మించిన భారంగానే మారింది. ఇప్పటి వరకు గుర్తించిన పలువురు వ్యాపారులు, సంస్థల నుంచి రూ.13 కోట్లకుపైగా డబ్బును రాబట్టినట్లు తెలిసింది. మొత్తం మోసంలో ఇప్పటివరకు రికవరీ అయింది కేవలం 5 శాతమే. మూడు నెలల కిందటి వరకు రూ.11 కోట్లు రాగా.. ఇటీవల ఈ మొత్తం రూ.13 కోట్లను దాటినట్లు సమాచారం. జగిత్యాల కేంద్రంగా జరిగిన ఈ భారీ మోసాన్ని అప్పట్లో సవాలుగా తీసుకున్న అధికారులు కాలక్రమేణా ఇతర పనుల్లో తీరిక లేకుండా పోవడంతో విచారణలో దూకుడు ప్రదర్శిం చడం లేదన్న ఆరోపణలున్నాయి. ముఖ్యంగా పోలీసులు, లో భాగమైన వారెవరనేది బాహ్య ప్రపంచానికి తెలిసే అవకాశముంది.
పైగా రాష్ట్రంలోనే బోగస్ సంస్థలు ఏర్పాటు చేసి సొమ్మును బదలాయించినట్లు గుర్తించిన అధికారులు అందులో కొందరికి సర్‌ఛార్జ్ నోటీసులు అందించినట్లు తెలుస్తోంది. తరువాత రెవెన్యూ రికవరీ (ఆర్ఆర్) చట్టాన్ని ఉపయోగించి పోయిన నగదును తిరిగి చేజిక్కించుకునే విషయమై కసరత్తు చేసింది. పూర్తిస్థాయిలో మోసపోయిన సొమ్మును వసూలు చేయడం కష్టసాధ్యంగా ఆ శాఖ వర్గాలు భావిస్తున్నాయి. ఈ విషయమై వాణిజ్య పన్నుల శాఖ కరీంనగర్ డివిజన్ జాయింట్ కమిషనర్ రవికుమార్‌ను సంప్రదించగా రికవరీ ఎంత చేశారనేది ఈ కేసుని పర్యవేక్షిస్తున్న హైదరాబాద్‌లోని అధికారులకే తెలుస్తుందన్నారు.

# రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణంలో జాప్యం



మెట్‌పల్లి : గూడు లేని పేదలకు సౌకర్యవంతమైన సొంతిళ్లు ఉండాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్ల పథకం తీసుకొచ్చింది. లబ్ధిదారుల ఎంపిక పూర్తయి ఏళ్లు గడుస్తున్నా వారి సంఖ్యకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణాల్లో ముందడుగు పడకపోవడంతో అర్హులకు నిరాశే ఎదురవుతోంది. ఇళ్లు పొందేందుకు అన్ని అర్హతలున్నా నిరీక్షణ తప్పడం లేదని పేదలు వాపోతున్నారు. జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి పురపాలికలతో పాటు మండలాల నుంచి రెండు పడక గదుల ఇళ్ల కోసం దరఖాస్తులు స్వీకరించి చాలా చోట్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేశారు. తొలి విడతలో ఒక్కో ఇంటి నిర్మాణానికి సుమారు రూ.6.29 లక్షలు ఖర్చు చేయగా, రెండో విడతలో మాత్రం రూ.5.04 లక్షలు కేటాయించారు. జిల్లాకు మొత్తం 8,225 ఇళ్లు మంజూరవగా, 5,731 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. ఇంకా 2,434 ఇళ్ల పనులు మొదలు కాలేదని తెలుస్తోంది. కాగా కొన్ని చోట్ల నిర్మాణాలు ప్రారంభించినా మధ్యలోనే నిలిచిపోయాయి. నిర్మాణ వ్యయం పెరగడం, బిల్లుల చెల్లింపుల్లో జాప్యంతో చాలా చోట్ల గుత్తేదారులు పనులను మధ్యలోనే వదిలేశారు. 305 ఇళ్లు ప్రగతిలో ఉండగా, అవి ఎప్పటికీ పూర్తవుతాయోనన్నది ప్రశ్నార్థకంగా మారింది.
జిల్లాలో కొన్నిచోట్ల లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లను కేటాయించాల్సి ఉంది. అర్హులను ఎంపిక చేసి ఇళ్లను కేటాయించడంలో తాత్సారం జరుగుతోంది. కొన్నిచోట్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తయినా సరిపడా ఇళ్లు నిర్మించక, పూర్తికాక ఎదురు చూపులు చూడాల్సి వస్తే, మరికొన్ని
చోట్ల ఇళ్లు పూర్తయినా అర్హుల ఎంపికలో జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో 5,731 ఇళ్ల నిర్మాణం పూర్తి కాగా 4,653 మందికి కేటాయించా రు. ఇంకా మిగతా 1,078 ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

# గుంటూరు కేంద్రంగా నకిలీ పురుగు మందులు



దామరచర్ల : ఏపీలోని గుంటూరు కేంద్రంగా పేరొందిన కంపెనీల పేరుతో తెలంగాణలో నకిలీ పురుగు మందుల సరఫరా జరుగుతున్నట్లు వ్యవసాయాధికారుల విచారణలో వెల్లడైంది. మిర్యాలగూడతో పాటు దామరచర్ల, అడవిదేవులపల్లి తదితర మండలాల పరిధిలో బ్రాండెడ్ కంపెనీ పేరుతో నకిలీవి రైతులకు విక్రయిస్తున్నారు.
దీనిపై ప్రముఖ సంస్థ కంపెనీ ప్రతినిధులు రెండ్రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో మొదట మిర్యాలగూడలోని ఓఫర్టిలైజర్స్, సీడ్స్ దుకాణంలో తనిఖీచేయగా ప్రముఖ కంపెనీపేరుతో గలనకిలీ పురుగు మందులు ఉన్నట్లు గుర్తించారు. రూ.52, 900 విలువైన 11కిలోల బరువుగల 23సాచెట్లను స్వాధీనం చేసుకున్నారు. దుకాణదా రుడిని ప్రశ్నించగా.. ఓవ్యక్తి మధ్యవర్తిగా వ్యవహరించి డీలర్ నుంచి సరకు తమకు అందినట్లు తెలిపారు. సమాచారం ప్రకారం మండలంలోని వీర్లపాలెంలోని ఆగ్రోస్‌రైతు సేవా కేంద్రాన్ని అధికారులు తనిఖీ చేయగా అక్కడా నకిలీవి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. గుంటూరు నుంచి ధనావత్ రమేష్ ఈ ప్రాంతంలోని పలు దుకాణాలకు నకిలీ మందులు సరఫరా చేస్తున్నట్లు ఓ దుకాణ యజమాని వివరించారు. డీఏవో మాట్లాడుతూ..
నకిలీవి విక్రయిస్తున్న దుకాణదారుల అనుమతులను రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వీటిపై రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కంపెనీలకు సంబంధించిన ఇన్వాయిస్‌లను రైతులకు చూపించాలని, కొ నుగోలు బిల్లులు అందించాలని ఆదేశించారు

# చెన్నాపురం-గోరుకొండ మధ్యలో పేలిన మందుపాతర



**జూలై 04, (తెలంగాణ దిశ) :**చర్ల : చర్ల మండలంలోని చెన్నాపురం–గోరుకొండ మధ్యలో పోలీసులే లక్ష్యంగా మావోయిస్టులు డైరెక్షన్ మైన్(మందుపాతర)ను పేల్చారు. ఈ ఘటనలో స్పెషల్ పార్టీకి చెందిన ఓ పోలీసుకు స్వల్ప గాయాల య్యాయి. సీఐ రాజువర్మ నేతృత్వంలోని పోలీసు బృందం చర్ల మండల ంచెన్నాపురం బేస్ క్యాంపునకు వెళ్లి వెనుదిరిగారు. ఈక్రమంలో గోరుకొండకు సుమారు కి.మీ. పరిధిలోని అటవీ మార్గం లో మలుపు వద్ద అంబూష్ వేసిన మావోయిస్టులు ఒక్కసారిగా రహదారి పక్కన పెట్టిన డైరెక్షన్ మైన్‌ను పేల్చారు. దీంతో పోలీసులు అప్రమత్తమ య్యారు. ఈ ఘటనలో స్పెషల్ పార్టీ పోలీసుకు స్వల్పగాయాలయ్యాయి. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.
ఈఘటనపై కేసు నమోదు చేసిదర్యాప్తు జరుపుతున్నామని సీఐ రాజువర్మ తెలిపారు. కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం నగరానికి చెందిన మనోహర్, విజ యలక్ష్మి, సురేష్, వేణు, సునీత, భద్రాచలానికి చెందిన నాగసుధీర్, సారపాకకు చెందిన రామకృష్ణ, మరిపెడబంగ్లాకు చెందిన విజయ్‌కుమార్, మహబూబాబాద్‌కు చెందిన రమేష్‌పై కర్నూలు నాలుగో పట్టణ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. కర్నూలుకు చెందిన వెంకన్న వద్ద వీరంతా మసాలాలు కొనుగోలు చేశారు. రూ.26,31,760 చెల్లించినట్లు నకిలీ బ్యాంకు చలాన్లు పంపి మోసగించారు. బాధితుడు ఈనెల 7న కర్నూలు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# 3 రోజులు... 15 బెదిరింపు కాల్స్!

ముంబై: బాంబు పెట్టాం.. పేల్చిపారేస్తాం.. దమ్ముంటే కాపాడుకోండి..! అంటూ ఒక అజ్ఞాతవాసి నుంచి బెదిరింపు స్వరం. తీరాచూస్తే అంతా తూచ్. ఇదీ వరస. ఇంటర్నేషనల్, డొమెస్టిక్ ఫ్లైట్లన్న తేడా లేదు. ఉత్తుత్తి బెదిరింపులతో వేలాదిమంది ప్యాసింజర్లు బెంబేలెత్తిపోయారు. ప్రాణాలు గుప్పిట పట్టి ప్రయాణించాల్సిన పరిస్థితి. అటు.. ఏవియేషన్ యంత్రాంగానిక్కూడా చుక్కలు కనిపించాయి.గత మూడు రోజుల్లోనే మొత్తం 15 బాంబ్ థ్రెట్స్ నమోదయ్యాయి.
బుధవారం.. ఈ ఒక్కరోజులోనే ఆరు విమానాలకు బాంబు బెదిరింపులొచ్చాయి. కాకపోతే అన్నీ ఫేకే..! అందరూ క్షేమం. మూడు ఇండిగో, రెండు స్పైస్‌జెట్.. ఒకటి ఆకాశ ఎయిర్.. మొత్తం ఆరు ప్లేన్లలో ప్రయాణికుల్ని బెంబేలెత్తించాయి బోగస్ ఫోన్‌కాల్స్.ఢిల్లీ నుంచి చికాగో వెళ్లాల్సిన ఎయిరిండియా విమానం.. అగంతకుల బెదిరింపు కారణంగా దారిమళ్లి ంచాల్సి వచ్చింది.
సీక్రెట్‌గా ఒక రిమోట్ ఎయిర్‌పోర్ట్‌లో దింపి.. అందులోని 200 మంది ప్రయాణికుల్ని కాపాడారు. వీళ్లను ఎయిర్‌లిఫ్ట్ చేయడం కోసం..రాయల్ కెనడియన్ ఎయిర్‌ఫోర్స్‌కి చెందిన అఅ–330 యుద్ధ విమానాన్ని వాడారు.ఇటీవలే తిరుపతి విమానాశ్రయానికే బెదిరింపు లేఖ వచ్చింది. ఈ–మెయిల్ ద్వారా సీఐఎస్ఎఫ్ అధికార వెబ్‌సైట్‌కు పంపిన లేఖను గోప్యంగా ఉంచింది ఎయిర్‌పోర్టు
అథారిటీ. పోలీసులకు ఫిర్యాదు చేసి, ఈ–మెయిల్ ఆధారంగా నిందితుడ్ని పట్టుకునే ప్రయత్నం జరుగుతోంది.ఒకవైపు ప్యాసింజర్లకు అసౌకర్యం.. మరోవైపు ఫ్లయిట్ షెడ్యూల్స్ మార్చాల్సి రావడం..! ఫేక్ కాల్స్‌తో ఈ హైరానా పడలేకున్నాం అంటూ ప్రైవేట్ ఎయిర్‌లైన్ సంస్థల నుంచి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెరుగుతోంది.





## గుంతల దారికి సుంకం చెల్లించాలా?

కాటారం: జాతీయ రహదారుల నిర్వహణ నిమిత్తం ప్రభుత్వం వివిధ ఏజెన్సీలకు దారి సుంకం వసూలు అప్పగిస్తోంది. 353(సీ) జాతీయ రహదారిపై మేడిపల్లి వద్ద వసూలు కేంద్రం(టోల్ ప్లాజా)
ఏర్పాటుచేశారు. కొద్ది రోజుల్లో దీన్ని ప్రారంభించబోతుండగా, ప్రస్తుతం ట్రయల్ రన్‌ని ర్వహిస్తున్నారు. ఏ వాహనానికి ఎంత టోల్ పన్ను వసూలు చేయాలనేది ఇప్పటికే నిర్ణయించారు. అయితే రహదారి నిర్వహణ అధ్వానంగా మారి, గుంతలు పడి ఇబ్బందులు పడుతున్నా..
దారి సుంకం చెల్లించాలా అని వాహనదారులు వాపోతున్నారు. భారీ వాహనాల రాకపోకలతో ఈ దారి అక్కడక్కడా కుంగిపోగా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారిని మరమ్మతులు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

# విలువైన భూముల్లో అక్రమ కట్టడాలు

గంగాధర: పట్టా భూములైనా, సర్కారు భూములైనా కబ్జాకు కాదేది అనర్హమంటూ ఆక్రమణదారులు చెలరేగిపోతున్నారు. మారుమూల పల్లెల్లో సైతం గుంట స్థలం రూ.లక్షల్లో ధరలకు రెక్కలు రావడంతో ఇక వాణిజ్య స్థలాలను వదలిపెట్టడంలేదు. ఇందుకు చెరువులు, కుంటల శిఖం భూములతోపాటు సాగునీటి కాలువలను సైతం కబ్జా చేస్తున్నారు. అక్రమ కట్టడాలకు పాల్పడుతుండగా అవి కాస్తా కుచించకపోయి వాటి ఉనికికే ప్రమాదం ఏర్పడింది.గంగాధర మండలం నారాయణపూర్ జలాశయం పరిధిలో మంగపేట ఎల్లమ్మ చెరువు నుంచి వేములవాడకు కుడి కాలువ 19 కి.మీ ఇప్పటికే పూర్తి చేశారు. కాలువ 60 మీటర్ల వెడల్పుతో నిర్మించగా కుడి వైపు దారికి 4 మీటర్లు, ఎడమ వైపు దారికి 6 మీటర్ల స్థలం వదిలిపెట్టారు. ఇక వాణిజ్య కేంద్రంగా ఉన్న గంగాధర ప్రధాన కూడలిలో మాత్రం 1.6 కి.మీ పొడవునా 45 మీటర్ల వెడల్పుతో ఇరువైపులా దారులకు స్థలం వదిలి కాలువ తవ్వారు. ఈ కాలువ పరిధిలో 12 డిస్ట్రిబ్యూటరీలు, వాటికింద ఉపకాలువల నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టారు. ఇక ర్యాలపల్లి వైపు ఎడమకాలువ 20.5 కి.మీ 40 మీటర్ల వెడల్పుతో పూర్తి చేయగా దానికింద 10 ఉపకాలువలు తవ్వారు. భూసేకరణ జరిపి బాధితులకు అప్పటికే నష్టపరిహారం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కాలువ పక్కనున్న భూములు పంటలకు అనువుగా ఉండి కొందరు ఆక్రమించి పంటలు సాగు చేస్తున్నారు. వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందిన గంగాధర ప్రధాన కూడలి (మధురానగర్ గ్రామ పంచాయతీ)లో గుంట స్థలం కనీస ధర రూ.15 లక్షలు పలుకుతుండగా కబ్జారాయుళ్ల కన్నుపడింది. గంగాధర ప్రధాన కూడలి నుంచి కురిక్యాల రెవెన్యూ శివారు (పిట్టలపల్లి) వరకు 1.6 కి.మీ వాణిజ్య కేంద్రంగా ఉండి ఇక్కడి భూములకు మార్కెట్‌లో విపరీతమైన డిమాండు ఉంది. కొందరు కాలువ పక్కనున్న దారులను వదిలిపెట్టకుండా ఆక్రమించి కట్టడాలు చేస్తున్నారు. గతంలో కాలువ నిర్మాణం జరుగుతుందని తెలిసి కొందరు అక్రమ కట్టడాలతో నష్టపరిహారం పొందగా, మరికొందరు కాలువ తవ్వకం జరిగి దారులకు వదిలిపెట్టిన స్థలాలు ఆక్రమించి అక్రమ కట్టడాలు చేపట్టారు. ఇంకొందరు ఇదంతా తమదే స్థలమంటూ కాలువ భూములను అమ్ముకునే ప్రయత్నాలు చేస్తున్నారు. వీటంతటికీ సాగు నీటిశాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణమనే ఆరోపణలున్నాయి. కాలువ నిర్మాణానికి భూసేకరణ జరిపిన అధికారులు అప్పట్లోనే హద్దులు నిర్ణయించి కంచె వేస్తే విలువైన భూములు కబ్జాకు గురయ్యే అవకాశం ఉండదనే అభిప్రాయాలు ఉన్నాయి. ఇప్పటికే ఎల్లంపల్లి పైపులైన్ల



వెంట దారులతోపాటు పైపులైన్ల పైభాగాన్ని ఆక్రమించి పంటలు వేస్తుండగా పైపులైన్లకు ప్రమాదం పొంచి ఉంది.
అధికారులు స్పందించి కాలువల భూములు కాపాడాల్సిన అవసరముంది. నిర్మాణ దశలో ఉన్న కాలువ భూములు ఎవరు ఆక్రమించినా సర్వే చేసి తొలగిస్తాం. కాలువకు కుడి వైపు ఆరు మీటర్లు, ఎడమ వైపు 7 మీటర్ల దూరంలో మురుగుకాలువలు నిర్మించి దారులు వేయాల్సి ఉంది. ఇప్పటికే భూసేకరణ జరిపి నష్టపరిహారం కూడా అందజేశాం. గతంలో నిర్మించిన వాటికి కూడా పరిహారం అందజేశాం.

# నేతల మేతకే నిధులు..!



**జూలై 04, (తెలంగాణ దిశ) :**సూళ్లూరుపేట: చెరువులు, కాలువలకు, పొర్లుకట్టలకు గండ్లు పడ్డాయి. వీటికి తక్షణ మరమ్మతులు చేసేందుకు ప్రభుత్వం ఎఫ్‌డీఆర్ కింద రూ.కోట్లు మంజూరు చేసింది. కొన్ని పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. మరికొన్నిచోట్ల చేస్తున్నారు. అయితే ఈ పనుల్లో నాణ్యత నేతిబీర చందంగా మారింది. పలుచోట్ల ఎఫ్‌డీఆర్ పనులు 'మమ' అనిపించారు. జలవనరుల శాఖ పర్యవేక్షణ నామమాత్రం కావడంతో నేతల మేతకే నిధులు పందేర మైనట్లు సమాచారం. గతేడాది డిసెంబరులో మిగ్‌జాం తుపాను జిల్లాను ఛిన్నాభిన్నం చేసింది. సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాల్లో 75 వరకు సాగునీటి వనరులు దెబ్బతిన్నాయి. ఇందులో చెరువులు, కాలువలు, కాళంగి పొర్లు కట్టలు ఉన్నాయి. మేజర్‌గా మూడు మండలాల పరిధిలో 16 వరకు ధ్వంసమయ్యాయి. మిగిలిన వాటికి కొంతమేర గండ్లు పడ్డాయి. నెర్రికాలువకు ఏడు చోట్ల, కాళంగి పొర్లుకట్టకు ఐదు ప్రాంతాల్లో గండ్లు ఏర్పడ్డాయి. నాయుడుపేట, సూళ్లూరుపేట సబ్ డివిజన్‌లో జల వనరుల శాఖ రూ.7.75 కోట్లతో ప్రతిపాదనలు పంప డంతో సార్వత్రిక ఎన్నికలకు ముందు నిధులు మంజూరయ్యాయి. సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాల్లో చెరువులు, కాలువలు, పొర్లు కట్టలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. బిల్లులు వస్తాయో లేదోననే భయంతో వైకాపా నేతలు ఈ పనులు చేసేందుకు ఆసక్తి చూపలేదు. కొందరు ధైర్యం చేసి అధికారులను మచ్చిక చేసుకొని కొన్ని పనులు చేశారు. ఇందులో నామినేషన్ కింద రూ.4.90 లక్షల వరకు, అంతకు పైన వాటికి టెండర్లు పిలిచారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేతలు ఎఫ్‌డీఆర్ పనులపై దృష్టి పెట్టారు. ఈ పనుల్లో నాణ్యత అరకొరగానే ఉంది. పెద్ద వర్షం వస్తే చేసిన పనులు కాస్తా కోతకు గురయ్యే అవకాశం ఉంది. టెండర్లలో పనులు దక్కించుకున్న గుత్తేదారులు వాటిని స్థానిక నేతలకు అప్పగించారు.

## జొన్నగిరి పోలీసు స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్



తుగ్గలి : జొన్నగిరి పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్, ఎక్సైజ్ కేసులను సమీక్షించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. జిల్లా ఎస్పీతో పాటు పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య , ట్రైనీ డిఎస్పీ ఉష శ్రీ, సిఐలు ప్రసాద్, గుణశేఖర్ బాబు, పులిశేఖర్, జొన్నగిరి ఎస్సై జయశేఖర్ ఉన్నారు.

## సంక్రాంతి నాటికి సిసి రోడ్లు పూర్తి చేయండి : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి




తాడికొండ (గుంటూరు) : తాడికొండలో సంక్రాంతి నాటికి సిసి రోడ్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మోతడక గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఉపాధి పథకం కింద మండలంలో రూ. 75 లక్షలు కేటాయించటం జరిగిందన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, మురుగు కాలువలు, భవనాల నిర్మాణ పనులను సంక్రాంతి నాటికి పూర్తిచేయాలని సూచించారు .పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జిల్లాకు రూ.15 కోట్లు కేటాయించామని 160 పనులను ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామా ల అభివృద్ధికిదాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్థానిక శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి సహకారం అందించలేదని మండిపడ్డారు. తాను పదవికాలంలో మోతడక గ్రామాన్ని సస్యశ్యామలంగా చేస్తానని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు .నిడుముక్కల ,లచ్చన్న గుడిపూడి ,ముక్కామల గ్రామాలలో సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఎండిఓ సమతా వాణి,టిడిపి నాయకులు తలసిల ప్రసన్న, గుంటుపల్లియడ్లపల్లి సాంబశివరా వు ,కంచర్ల సాంబశివరావు, నీలాల కఅష్ణారావు , చిమట పూర్ణచంద్ర రావు, బి విజయ శేఖర్ మంచికలపూడి గంగాధర్ రావు, షేక్ బిలాల్ పాల్గొన్నారు.

## వృథాల మాటున వాహనాలు జగన్ పాలన నిర్లక్ష్యానికి నిరుపయోగంగా



చిత్తూరు: కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రజావసరాల కోసం కొనుగోలు చేసిన వాహనాలు, యంత్రాలు ఒక్కరోజు కూడా విని యోగించకుండానే మూలకు చేరాయి. దీంతో చిత్తూరు కలెక్టరేట్ ప్రాంగణంలో వివిధ రకాల వాహనాలు, యంత్రాలను వృథాగా ఉంచారు. దీంతో వీటిని వ్యర్థ మొక్కలు కప్పేయడంతో ఆ ప్రాంత అడవిని తలపిస్తూ వాహనాలు కనిపించడం లేదు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో స్వచ్ఛభారత్ కింద గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుదలకు మినీ జేసీబీ, మినీ హిటాచీ, ఆటోలు కొనుగోలు చేశారు. ఆయా గ్రామాల్లోని యువతకు ఉపాధి కల్పించేందుకు సబ్సిడీ కింద వీటిని అందించి వేతనం ఇవ్వాలని అప్పటి ప్రభుత్వం సంకల్పించింది. తీరా ఎన్నికల సమయంలో వాహనాలు రావటం, ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో వీటిని అప్పట్లో పంపిణీ చేయలేదు. ఈలోగా వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావటంతో అప్పటి నుంచి నేటి వరకు అవి వృథాగా పడిఉన్నాయి. ఐదేళ్ల వైకాపా పాలనలో అసలు వాటివైపు కన్నెత్తిచూసిన దాఖలాల్లేవు. దీంతో అవి ఎండకు ఎండి వర్షానికి తడిసి తుప్పు పడుతు న్నాయి. కొన్ని వాహనాల పరికరాలు, టైర్లు దొంగలపాల య్యాయి. స్వచ్ఛభారత్‌లో భాగంగా వీటిని వినియోగించి గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు ప్రస్తుత అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాల్సి ఉంది.

# పీహెచ్‌సీల్లోనే గర్భిణులు, బాలింతలకు వైద్యసేవలు




**జూలై 04, (తెలంగాణ దిశ) :**శాంతిపురం: ప్రస్తుతం గర్భిణులు, బాలింతలకు వైద్యం అందాలంటే ఏరియా, జిల్లా వైద్యశాలలకు వెళ్లాల్సిందే. ఆ పరిస్థితిని మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాయి. గ్రామీణ ప్రాంతాల్లోని పీహెచ్‌సీల్లోనే వైద్యసేవల విస్తరణకు శ్రీకారం చుట్టాయి. వైద్యశాలలకు అనుసంధానంగా బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు ఏర్పాటవుతున్నాయి. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 166 యూనిట్ల స్థాపనకు 2021- 22 ఆర్థిక సంవత్సరంలో ఎన్‌హెచ్‌ఎం- 15వ ఫైనాన్స్ నిధుల ద్వారా రూ.83 కోట్లను కేంద్రం కేటాయించింది. చిత్తూరు జిల్లాలో శాంతిపురం, పాలసముద్రం, విజయపురం, తవణంపల్లె, ఐరాల, చౌడేపల్లె, బైరెడ్డిపల్లె, గుడిపాల, తిరుపతి జిల్లాలో బాలాయపల్లి, డక్కిలి, పెళ్లకూరు, దొరవారిసత్రం, నాగలాపురం, పిచ్చాటూరు, పాకాల, వడమాలపేట పీహెచ్‌సీలకు బీపీహెచ్‌యూలు అందుబాటులోకి రానున్నాయి. 16 పీహెచ్‌సీలకు అనుబంధంగా బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. ప్రస్తుతం చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఎనిమిది చొప్పున ఆస్పత్రుల్లో నూతన భవనాలు, వసతుల ఏర్పాటుకు ఒక్కో భవనానికి రూ.50 లక్షల చొప్పున రూ.8 కోట్ల మంజూరయ్యాయి. ఆ నిధులతో భవన నిర్మాణాలు చేపడుతున్నారు. పలు చోట్ల సిద్ధం కాగా.. కొన్ని చోట్ల పనులు పురోగతిలో ఉన్నాయి. మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్య వసతులే లక్ష్యంగా బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు పెడుతున్నారు. పీహెచ్‌సీల్లో రోజుకు 150 నుంచి 200 వరకు ఓపీ నమోదవుతోంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే అన్ని రకాల వైద్య పరీక్షలతో పాటు గర్భిణులు, బాలింతలకు పేరియా, జిల్లా వైద్యశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ప్రసూతి నిపుణులు.. ఎంపిక చేసిన రోజుల్లో అక్కడ సేవలందిస్తారు. ప్రస్తుతం వైద్యులు, విభాగాల నిర్వహణ,
రోగుల నిరీక్షణకు సౌకర్యవంతంగా గదుల వసతి లేని విషయాన్ని గుర్తించింది. రోగుల నిరీక్షణకు విశాలమైన హాలు, మందుల నిల్వకు ప్రత్యేక గది, కంప్యూటర్, రికార్డుల నిర్వహణ, భద్రత, రిసెప్షన్‌కు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేశారు. సిబ్బంది తోపాటు రోగులకు వేర్వేరుగా మరుగుదొడ్లు, మూత్రశాలల వసతి ఉంటుంది. సాధారణ రోగులతోపాటు క్షయ, లెప్రసీ బాధితుల వైద్యసేవల విస్తరణకు బీపీహెచ్ యూనిట్లు ఉపయోగపడనున్నాయని వైద్యాధికారులు చెబుతున్నారు.

## తెల్లరేషన్ కార్డుదారులకు రాయితీపై వంట నూనెల విక్రయం

గుంటూరు: ధరలు పెరిగిన నేపథ్యంలో తెల్ల రేషన్‌కార్డుదారులకు రాయితీపై వంటనూనెలు సరఫరా చేయడానికి పౌరసరఫరాలశాఖ చర్యలు చేపట్టింది. ఒక బియ్యం కార్డుదారునికి పామాయిల్ ప్యాకెట్ రూ. 110 చొప్పున మూడు, సన్ ఫ్లవర్ ఆయిల్ రూ. 124కు ఒక ప్యాకెట్ విక్రయించనుంది. వీటి కొనుగోలుకు వెళ్లినప్పుడు కార్డుదారులు తమ వెంట రేషన్‌కార్డు తప్పనిసరిగా తీసుకెళ్లాలని జిల్లా పౌరసరఫాల శాఖ అధికారి కోమలి పద్మ ఒక ప్రకటనలో తెలిపారు.
గుంటూరు నగరంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రైతు బజార్, చుట్టుగుంట రైతు బజార్, పట్నంబజారులోని 11 హెూల్‌సేల్ దుకాణాలు.. తెనాలిలోని రెండు రైతుబజార్లతోపాటు 22 హెూల్‌సేల్ దుకాణాలు. పొన్నూరు రైతు బజార్‌తోపాటు 6 హెూల్‌సేల్ దుకాణాలు. మంగళగిరిలోని 4, చేబ్రోలు, ప్రత్తిపాడు, కాకుమాను, పెదనందిపాడుల్లోని ఒక్కోటి చొప్పున హెూల్‌సేల్ దుకాణాలు.

## తిరుమలకు ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థ



తిరుమల:తిరుమలలో పెరిగిపోతున్న వాహనాల రద్దీని నియంత్రించేందుకు అత్యవసరంగా ప్రత్యేక ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి పేర్కొన్నారు. స్థానిక అన్నమయ్య భవనంలో తితిదే సీవీఎస్‌వో శ్రీధర్, ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి తితిదే, విజిలెన్స్, పోలీసులు, ఆర్టీఏ, టౌన్ ప్లానింగ్ అధికారులతో స్వల్ప, దీర్ఘకాలిక ప్రణాళికలపై చర్చించారు. కమిటీగా ఏర్పడి వారం రోజులలోపు సమస్యలను గుర్తించి పరిష్కారానికి సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు తితిదే నుంచి అదనపు సిబ్బంది కేటాయింపు, మల్టీలెవెల్ పార్కింగ్ కేంద్రాల నిర్మాణం, ట్యాక్సీ డ్రైవర్ల కట్టడి.. ట్రాఫిక్, పార్కింగ్ ముందస్తు సమాచారం అందించేలా మొబైల్ యాప్ సిద్ధం చేయడం తదితర అంశాలపై చర్చించారు. తితిదే రవాణా విభాగం జీఎం శేషారెడ్డి, అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, వీజీవోలు రామ్‌కుమార్, సురేంద్ర పాల్గొన్నారు.

## నిద్రపోతున్న నిఘా

కాకినాడ:టూటౌన్ పోలీసుస్టేషన్ కూడలి వద్ద.. దొంగతనాలు, దోపిడీలు, హత్యలు వంటివి జరిగితే నేరగాళ్లను పట్టుకోవడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకం. అందుకే గృహాలు, వ్యాపార సముదాయాల వద్ద అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు పెట్టుకోవాలని అధికారులే సూచిస్తున్నారు. అలాంటిది జిల్లా కేంద్రమైన కాకినాడ నగరం, గ్రామీణ ప్రాంతాల్లోని పలు ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాలు అలంకారప్రాయంగా మారాయి. అందులో కొన్ని విరిగిపోగా, మరికొన్ని చెట్టు కొమ్మల చాటున ఉన్నాయి. వీటిని చక్కదిద్ది, పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురా వాలని ప్రజలు కోరుతున్నారు.




# రేవుల్లో ప్రత్యక్షం..ఆన్‌లైన్‌లో అదృశ్యం




**జూలై 04, (తెలంగాణ దిశ) :**రాజమహేంద్రవరం: ఇసుక ఆన్‌లైన్‌లోనే కాదు.. ఆఫ్‌లైన్‌లోనూ పొం దవచ్చు.. ఇదీ అధికారుల మాట. ఆన్‌లైన్‌లో చూస్తే ఆయా ర్యాంపుల్లో ఇసుక నిల్ అంటూ చూపిస్తోంది. రేవుల్లో మాత్రం భారీ లారీల్లో పెద్ద మొత్తంలో తరలిపోతోంది. ఆఫ్‌లైన్‌లో రేవు వద్ద ఇసుక కోసం వెళ్తున్న సామాన్యులు ఇదేంటని ప్రశ్నిస్తే.. అదంతే..! అనే సమాధానం ఎదురవు తోంది. ఇంటి అవసరాలకు రోజుకు లారీ, రెండు లారీలకు మించి ఇసుక అవసరం ఉండదు. టన్నుల లారీలు ప్రత్యక్షమవుతున్నాయి. గాయత్రీ ర్యాంపులో పలు భారీ లారీల్లో ఇసుక తరలిపోయింది. 20 టన్నుల ఏకమొత్తంలో బుక్ చేసినట్లు బిల్లులు చూపిస్తున్నారు. అక్కడకు వచ్చిన సామాన్యుడికి మాత్రం.. లారీ ఇసుక కూడా లేదనే సమాధానం సిబ్బంది నగరానికి చెందిన సత్యనారాయణ ఇంటి పనుల నిమిత్తం ఇసుక కోసం ఆన్‌లైన్‌లో ప్రయత్నాలు చేస్తున్నారు. ఎక్కడా దగ్గర్లో ర్యాంపుల్లో ఇసుక చూపించడం లేదు. దీంతో రేవుల్లో చూద్దామని గాయత్రీ ర్యాంపునకు వెళితే అక్కడ భారీ లారీలతో ఇసుక తరలిపోతోంది. అవాక్కయిన ఆయన ర్యాంపు వద్ద రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. ఇసుక ఆఫ్‌లైన్‌లో లేదని, కేవలం ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలని సమాధానం ఇచ్చారు. అక్కడే ఆన్‌లైన్‌లో బుక్ చేసేందుకు ప్రయత్నిస్తే గాయత్రీ ర్యాంపులో ఇసుక ఉన్నట్లు చూపించడం లేదు. ర్యాంపుల నుంచి మాత్రం లారీలతో తరలిపోతోంది. నగరానికి చెందిన మధు ఇసుక కోసం రెండు వారాలుగా తిరుగుతున్నారు. గాయత్రీ ర్యాంపులో తవ్వకాలు జరుగుతున్నాయని తెలుసు కుని వెళ్లారు. ముందుగా బుక్ చేసుకుని రావాలని సిబ్బంది నుంచి సమా ధానం ఎదురైంది. ఆన్‌లైన్‌లో బుక్ చేద్దామంటే అవ్వక.. ఆఫ్‌లైన్ ఇవ్వక.. ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకిలా? ఇసుక ర్యాంపుల విషయంలో అంతా అయోమయంగా మారింది. ధవళేశ్వరం, గాయత్రీ ర్యాంపులు, కోటిలింగాల రేవులో కొన్నింటికి ప్రస్తుతానికి అనుమతులు లభించాయి. దీంతో తవ్వకాలు ఆరంభమయ్యాయి. ఆన్‌లైన్‌లో ఎక్కడా ఇసుక బుక్ కావడం లేదు. ఏ ర్యాంపులోనూ నిల్వలు లేనట్లే చూపిస్తోంది. ఆఫ్‌లైన్ విషయంలోనూ లేదనే సమాధానమే. అనుమతులు పొందిన ర్యాంపుల్లో వీఆర్వోలు తప్ప.. ఎక్కడా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకుండా పోయింది. సామాన్యులు రేవుల వద్దకు ఇసుక కోసం వెళ్తున్నా నిరాశే ఎదురవుతోంది. ఎక్కడా రెండు యూనిట్ల చిన్న లారీలు లేవు. అన్నీ పెద్ద లారీలే. ఈ ఇసుక ఎవరు, ఎక్కడికి తరలించేస్తున్నారనేది స్పష్టత లేకుండా పోయింది. దీంతో కొంత మంది రేవుల వద్ద ఆందోళనకు దిగారు. రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. 20 టన్నుల లారీలకు స్లిప్‌లు పట్టుకొస్తున్నారని, మేము అనుమతించక తప్పదని అధికారులు సమాధానం ఇస్తున్నారు.

## 9 కొత్తగా అన్నక్యాంటీన్లు



పొన్నూరు:పట్టణాల్లో పేదల ఆకలి తీర్చేందుకు తెదేపా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు విజయవంతంగా నడుస్తున్నాయి. కేవలం రూ. 15తో మూడు పూటలా ఆహారం లభిస్తోంది. ఈ నేపథ్యంలో మండల కేంద్రాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజారోగ్యశాఖాధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. మొత్తం 9 చోట్ల వీటిని ఏర్పాటు చేసేందుకు రూ. 6.5 కోట్ల వ్యయం అవుతుందని పేర్కొన్నారు. ఒక్కో క్యాంటీన్ ఏర్పాటుకు రూ. 70 లక్షల నుంచి రూ. 75 లక్షల మధ్యలో ఖర్చవుతుందని అంచనా వేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారి పరిశీలనకు ప్రతిపాదనలు పంపించామని తెనాలి సబ్‌డివిజన్ ప్రజారోగ్యశాఖాధికారి ఏడుకొండలు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. మండల కేంద్రాల్లో ఉదయంపూట అల్పాహారం చేయడానికి రూ. 30 నుంచి రూ. 40 వరకు ఖర్చవుతోంది. భోజనానికైతే రూ. 100 వరకు వెచ్చించాల్సి వస్తోంది. అన్నక్యాంటీన్లు అందుబాటులోకి వస్తే నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి

# కాటన్ కట్టడానికి తూట్లు



**జూలై 04, (తెలంగాణ దిశ) :**రాజమహేంద్రవరం:ఉభయ గోదావరి జిల్లాల్లో సుమారు 10 లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేస్తున్న ధవళేశ్వరం ఆన కట్ట భద్రతపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. కాటన్ మహాశయుడు నిర్మించిన ఈ అద్భుత కట్టడం కనీస నిర్వహణను గత అయిదేళ్లలో జగన్ సర్కారు పట్టించుకోలేదు. దీనికి అక్రమార్కులూ తోడయ్యారు. బ్యారేజీ గేట్లకు తూట్లు పొడుస్తూ రొయ్య సీడ్ అపహరిస్తున్నారు. ఆనకట్ట గేట్ల వద్ద రొయ్య విత్తనాల సేకరణ నిబంధనకు విరుద్ధం. బ్యారేజీ గేట్లకు కొందరు రంధ్రాలు చేసి గొట్టాలు అమర్చి ఈ పని చేస్తున్నారు. విజ్జేశ్వరం నుంచి ధవళేశ్వరం వరకు ఉన్న గోదావరి నాలుగు పాయల్లో రోజుకు వెయ్యి లీటర్లకుపైగా ఈ విత్తనాలు సేకరిస్తున్నట్లు అంచనా. లీటరు ధర సుమారు రూ.300 ఉండటంతో గిరాకీ ఉన్న ప్రాంతాలకు తరలిస్తున్నారు. బొబ్బర్లంకలో మత్స్యశాఖ కార్యాలయం ఉన్నా దృష్టిపెట్టడంలేదు. ఇప్పటికే గేట్లు తుప్పుపట్టి ప్రమాదకరంగా ఉన్నాయి. వీటికి తోడు రంధ్రాలు చేస్తుండడంతో జలాలు వృథాగా పోతున్నాయి. రబీ పంట కాలంలో గోదావరికి నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పుడు ఈ జలాలు ఎంతో కీలకం. ఫలానా నంబరు గేటు వరకు తమదంటూ సరిహద్దులు నిర్దేశించుకుని దందా సాగిస్తున్నారు. గతంలో బొబ్బర్లంక, ధవళేశ్వరం రహదారుల మధ్య వివాదం ఏర్పడి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తగా పోలీసులు జోక్యం చేసుకున్నారు. పటిష్ఠ నిఘాకు సీసీ కెమెరాలు పెడతామని చెప్పినా ఆ దిశగా చర్యలు లేవు. ప్రస్తుతం వరద తగ్గడంతో బ్యారేజీ వద్ద నిత్యం 100 సాగిస్తున్నట్లు జలవనరులశాఖ అధికారులు గుర్తించారు. ఈ పని చేస్తున్నారు. విజ్జేశ్వరం నుంచి ధవళేశ్వరం వరకు ఉన్న గోదావరి నాలుగు పాయల్లో రోజుకు వెయ్యి లీటర్లకుపైగా ఈ విత్తనాలు సేకరిస్తున్నట్లు అంచనా. లీటరు ధర సుమారు రూ.300 ఉండటంతో గిరాకీ ఉన్న ప్రాంతాలకు తరలిస్తున్నారు. బొబ్బర్లంకలో మత్స్యశాఖ కార్యాలయం ఉన్నా దృష్టిపెట్టడంలేదు. వైకాపా పాలనలో నాయకుల జోక్యంతో దోపిడీకి అడ్డుకట్టపడలేదు. ఇప్పుడైనా దృష్టిసారిస్తే మేలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## వందల చెట్లు కొట్టేశారు.. ఒక్కటైనా నాటలేదు..

బాపట్ల,:జిల్లా పరిధిలో 216 ఏ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా వందల సంఖ్యలో భారీ వృక్షాలు, చెట్లను ఎన్‌హెచ్ అధికారులు తొలగించారు. రహదారి విస్తరణ పనులు పూర్తి చేసినా నరికివేసిన వృక్షాలు, చెట్ల స్థానంలో మొక్కలు నాటలేదు. పచ్చదనం తగ్గిపోయి రోజు రోజుకు కాలుష్యం పెరుగుతోంది. పురపాలక సంఘం పరిధిలో నరికివేసిన చెట్ల కలప ఎటుబోయిందో ఎవరికీ తెలియలేదు. చెట్లు లేక బోసిపోయి రహదారి కనిపిస్తోంది. బాపట్ల పట్టణంలోని మార్కెట్‌యార్డు నుంచి ఇంజినీరింగ్ కళాశాల వరకు రూ.72 కోట్ల వ్యయంతో 8.5 కి.మీ. పొడవున 216 ఏ జాతీయ రహదారిని విస్తరించారు. రోడ్డు పక్కనే రెండు వైపులా వేప, మర్రి, అశోక, చింత, రావి తదితర భారీ వృక్షాలు 272 ఉన్నాయి. ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు పాదచారులు, ద్విచక్ర వాహనదారులు వృక్షాల కింద సేదతీరేవారు. రహదారి విస్తరణ పనుల పేరుతో వీటిని తొలగించటానికి అటవీశాఖ నుంచి ఎన్‌హెచ్ అధికారులు 2022లో అనుమతి తీసుకున్నారు. యంత్రాలతో భారీ వృక్షాలు కూల్చివేశారు. విస్తరణ పనులు ఆరు నెలల క్రితం పూర్తి చేశారు. నిబంధనల ప్రకారం ప్రగతి పనుల కోసం ఓ భారీ వృక్షాన్ని తొలగిస్తే దాని స్థానంలో కొత్తగా పది మొక్కలు నాటాలి. పురపాలక సంఘం పరిధిలో తొలగించిన 272 వృక్షాలు, చెట్ల పరిధిలో 2720 మొక్కలు నాటి సంరక్షించాలి. ఇంత వరకు ఒక్క మొక్క కూడా నాటలేదు. పర్యావరణ నిబంధనలకు ఎన్‌హెచ్ అధికారులు తూట్లు పొడుస్తున్నారు.

# చనిపోయి 11 నిమిషాల తర్వాత బతికిన బామ్మ.. స్వర్గం గురించి షాకింగ్ విషయాలు వెల్లడి..!!



మనిషి చనిపోయిన తర్వాత స్వర్గం లేదా నరకానికి వెళతారని హిందువులు నమ్ముతుంటారు. భారతీయ సినిమాల్లో మరణం తర్వాత ఆత్మకు ఏమౌతుందనే నేపథ్యంలో వందల సంఖ్యలో సినిమాలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఇలాంటివి వాస్తవంగా ఉంటాయా అనే దానికి ఇప్పటికే చాలా సార్లు నిదర్శనం కనిపించింది. ఇలాంటి ఆశ్చర్యకరమైన సంఘటన గురించి కాన్సాస్ కు చెందిన 68 ఏళ్ల షార్లెట్ హెూమ్స్ అనే మహిళకు నిజంగా జరిగింది. అవును 2019లో అధిక రక్తపోటుకి సంబంధించిన పరీక్షల సమయంలో మరణానికి సమీపంలో ఉన్న అనుభవాన్ని ఎదుర్కొంది. ఆమె పరిస్థితి కొన్ని సెకన్ల వ్యవధిలో మరింత దిగజారింది. ఈ క్రమంలో ఆమె వైద్యపరంగా మరణించినట్లు ప్రకటించబడ్డారు. అయితే ఇది జరిగిన 11 నిమిషాల తర్వాత ఆమె తిరిగి బతికారు. ఈ కొన్ని నిమిషాల సమయంలో ఆమెకు కలిగిన ఆశ్చర్యకరమైన అనుభూతిని పంచుకున్నారు.

ముందుగా ఆమె తన శరీరం పైన తేలియాడుతున్నట్లు భావనను పొందింది. అక్కడ ఉన్న వైద్యుల బృందం ఆమెను తిరిగి బ్రతికించడానికి ప్రయత్నాలు చేస్తున్నప్పుడు చూస్తుంది. వారు ఛాతీ కుదింపులు చేయడాన్ని తాను చూడగలిగానని, గదిలో గందరగోళం, శబ్దం గురించి ఆమె వివరించింది. ఈ కొద్ది నిమిషాల్లో ఆమె ప్రయాణం స్వర్గంలోని అందమైన దృశ్యానికి తీసుకెళ్లిందని వెల్లడించారు. ఈ క్రమంలో ప్రకాశవంతమైన రంగులు, దట్టమైన పచ్చదనం, అందమైన పువ్వులతో అసాధారణమైన అందమైన పరిసరాలను చూసినట్లు ఆమె స్పష్టంగా వివరించింది. సృష్టి అంతా భగవంతుడికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లుగా అంతా సంగీతం, ఆనందంతో నిండిపోయిందని వెల్లడించింది. తనకు ముందుగా తన మరణించిన కుటుంబ సభ్యులు కనిపించారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆమె తన కుమారుడిని చూసినట్లు పేర్కొన్నారు. స్వర్గంలో ఆత్మలు పెరుగుతూనే ఉంటాయని దేవుడు తనకు చెప్పాడని ఆమె పేర్కొంది. దీంతో మరణం తర్వాత జీవితం ఉంటుందని ఆమె తన అనుభవాన్ని వెల్లడించారు. ఈ 11 నిమిషాల మరణ సమయంలో ఆమె నరకానికి సంబంధించిన భయంకరమైన విజువల్స్, శబ్ధాలు, విపరీతమైన వాసనలు, దూరం నుంచి అరుపులు వంటి వాటిని కూడా చూసినట్లు పేర్కొంది. జీవితంలో మనిషి చేసే పనుల వల్ల పర్యవసానాలను గురించి హెచ్చరించటానికి దేవుడు వాటిని కూడా చూపించాడని ఆమె అన్నారు. దీని తర్వాత స్పృహలోకి వచ్చిన ఆమె రెండు వారాల్లో పూర్తిగా కోలుకున్నారు. షార్లెట్ హెూమ్స్ తన 72వ ఏటలో నవంబర్ 28, 2023న మరణించే వరకు ఈ విషయాలను అనేక మందితో పంచుకున్నారు.

# చైనాయే బడా దోస్త్.. భారత్‌కు అత్యధిక దిగుమతులు ఆ దేశం నుంచే

ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబర్)లో చైనా నుంచి భారత్‌కు జరిగిన దిగుమతుల విలువ ఏకంగా 56.29 బిలియన్ డాలర్లు. గత ఆర్థిక సంవత్సరం (2023-24) ఇదే వ్యవధితో పోల్చితే 11.5 శాతం అధికం. నాడు 50.48 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ మేరకు విడుదలైన కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి. చైనా తర్వాతి స్థానంలో రష్యా ఉన్నది. కాగా, 2013-14 నుంచి 2017-18 వరకు భారత్‌కు వాణిజ్య భాగస్వామిగా చైనానే అగ్రస్థానంలో ఉన్నది. 2020-21లోనూ ఇంతే. అంతకుముందు యూఏఈ టాప్‌లో ఉండేది. అయితే 2021-22 నుంచి 2023-24 వరకు అమెరికా ఉన్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మాత్రం మళ్లీ డ్రాగన్ దూసుకుపోతున్నది. గత నెల సెప్టెంబర్‌లో భారతీయ ఎగుమతులు స్వల్పంగా పెరిగాయి. నిరుడుతో పోల్చితే 0.5 శాతం పెరిగి 34.58 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇక దిగుమతులు 1.6 శాతం ఎగిసి 55.36 బిలియన్ డాలర్లకు చేరాయి. దీంతో వాణిజ్య లోటు 20.78 బిలియన్ డాలర్లుగా ఉన్నది. గత ఏడాది సెప్టెంబర్‌లో 54.49 బిలియన్ డాలర్ల దిగుమతులు జరిగాయి. ఏప్రిల్-జూన్‌లో వాణిజ్య లోటు 137.44 బిలియన్ డాలర్లు. ఈ ఏడాది ఏప్రిల్-సెప్టెంబర్‌లో భారత్ నుంచి ఎగుమతులు అత్యధికంగా జరిగిన టాప్-10 దేశాల్లో అమెరికా, యూఏఈ, నెదర్లాండ్స్, బ్రిటన్, చైనా, సింగపూర్, సౌదీ అరేబియా, బంగ్లాదేశ్, జర్మనీ, దక్షిణాఫ్రికా ఉన్నాయి. ఈ ఏప్రిల్-సెప్టెంబర్‌లో భారత్‌కు



దిగుమతులు అత్యధికంగా చేసిన టాప్-10 దేశాల్లో చైనా, రష్యా, యూఏఈ, అమెరికా, ఇరాక్, సౌదీ అరేబియా, ఇండోనేషియా, దక్షిణ కొరియా, స్విట్జర్లాండ్, సింగపూర్ ఉన్నాయి.

బంగారం దిగుమతులు ఈ సెప్టెంబర్‌లో 4.39 బిలియన్ డాలర్లకు పెరిగాయి. నిరుడు ఇదే నెల 4.11 బిలియన్ డాలర్లు. ఏప్రిల్-సెప్టెంబర్ మొత్తంగా 6.9 శాతం ఎగబాకి 27 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. గత నెల చమురు దిగుమతులు 10.44 శాతం పడిపోయి 12.53 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఏప్రిల్-సెప్టెంబర్‌లో 88.91 బిలియన్ డాలర్లు. సెప్టెంబర్‌లో దేశంలోకి వెండి దిగుమతులు 325.66 మిలియన్ డాలర్లు. కానీ ఏప్రిల్-సెప్టెంబర్‌లో చూసినైట్టైతే 2.29 బిలియన్ డాలర్లకు పెరిగాయి.

# పోరాటం తీవ్రతరం చేస్తాం.. ఇజ్రాయెల్‌కు హెజ్ బొల్లా, ఇరాన్ వార్నింగ్

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రతరంగా మారాయి. హమాస్ అధినేత యాహ్యా సిన్వర్‌ను ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ హతమార్చడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఇక సిన్వర్ మృతితో హెజ్ బొల్లా కీలక వ్యాఖ్యలు చేసింది. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా తాము చేస్తున్న పోరాటం తీవ్రతరం అవుతుందని హెజ్‌బొల్లా గ్రూప్ ప్రకటించింది. ఇరాన్ కూడా ఇదే విధంగా స్పందించింది. తమ ఎదురుదాడులు బలోపేతం అవుతుందని ఐక్యరాజ్యసమితికి ఇరాన్ మిషన్ తెలిపింది. పాలస్తీనా విముక్తి కోసం, యువత, చిన్నారులు అతడి బాటలో నడుస్తారని తెలిపింది. ఆక్రమణ, శత్రుత్వ ధోరణి ఉన్నంతకాలం ప్రతిఘటన కొనసాగుతుందని తెలిపింది. అమరులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకువెళ్తామని పేర్కొంది. కాగా.. ఇప్పుడు ఇజ్రాయెల్ సైన్యం సిన్వర్ సోదరుడిని మట్టుబెట్టేందుకు రెడీ అవుతోంది. సిన్వర్ సోదరుడు మహమ్మద్, ఇతర హమాస్ మిలిటరీ కమాండర్ల జాడ కోసం గాలిస్తున్నామని ఐడీఎఫ్ వెల్లడించింది. ఇదిలా ఉంటే.. హమాస్ అధినేత మరణం తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. హమాస్ ఆయుధాలను వదిలి.. తమ బందీలను తిరిగి పంపిస్తే ఈ యుద్ధం రేపే ముగిస్తుందని పేర్కొన్నారు.



అదేవిధంగా తమ పౌరులను వదిలిన హమాస్ తీవ్రవాదులకు వారు బయటకు వచ్చి జీవించేలా అవకాశం కల్పిస్తామన్నారు. లేదంటే వేటాడి మరీ హతమరుస్తామని హెచ్చరించారు. "బందీల కుటుంబాలకు నేను చెప్పేది ఒక్కటే. యుద్ధంలో ఇది ముఖ్యమైన ఘట్టం. మీవారు మీ ఇంటికి చేరుకునేవరకు ఈ పోరాటం కొసాగుతుంది" అని వెల్లడించారు.

# కారులో ఎక్కువగా ప్రయాణిస్తున్నారా.. క్యాన్సర్ ముప్పు పొంచి ఉందట జాగ్రత్త..!


తరచూ కారు ప్రయాణాలతో క్యాన్సర్ ముప్పు పొంచి ఉందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఈ రోజుల్లో చాలామంది కారు ప్రయాణాలే చేస్తున్నారు. ఎక్కువ మంది కార్లలో వెళ్లేందుకే ఇష్టపడుతున్నారు. విందులు, వినోదాలు, టూర్లకు వెళ్లాలంటే తప్పకుండా కార్లనే వినియోగిస్తున్నారు. అయితే, కార్లలో ఎక్కువసేపు జర్నీ చేయడం, అదీ కారు అద్దాలు వేసుకుని వెళ్లడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. కారు క్యాబిన్లు క్యాన్సర్ కారక విష వాయువులతో నిండి ఉంటాయని తాజాగా అధ్యయనాలు చెబుతున్నాయి. అమెరికాలో ఇటీవల నిర్వహించిన పీర్ రివ్యూడ్ రిసెర్చ్ సంచలన విషయాలను వెల్లడించింది. క్యాబిన్‌లోని గాలిలో అత్యంత ప్రమాదకరమైన రసాయనాలు ఉంటున్నట్లు తేల్చింది. ఈ వాయువులను పీల్చడంవల్ల కారులో ప్రయాణిస్తున్న వాళ్లు తీవ్రమైన అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంది. కారు క్యాబిన్‌లో క్యాన్సర్‌కు కారణమయ్యే కెమికల్స్ ఉత్పత్తి అవుతున్నాయని వివరించింది. అమెరికాలోని సుమారు 30 రాష్ట్రాల్లో నిర్వహించిన పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. ముఖ్యంగా 2015 నుంచి 2022 వరకు మార్కెట్లోకి వచ్చిన కార్లపై ఈ అధ్యయనం నిర్వహించారు. కార్లు అగ్ని ప్రమాదానికి గురైనప్పుడు క్యాబిన్లో మంటలు వ్యాపించకుండా ఫ్లేమ్ రిటార్డెంట్ కెమికల్స్ ఉపయోగిస్తారు. సీట్లు, ఇంటీరియర్ తయారీలోనూ దీనిని వినియోగిస్తారు. రక్షణ కోసం వాడే ఈ కెమికల్స్ కారణంగానే ఇప్పుడు క్యాన్సర్ ముప్పు తలెత్తుతున్నదని నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో నడిచే 99 శాతం కార్లలో %ుజక్రూ% అనే ఫ్లేమ్ రిటార్డెంట్ రసాయనాన్ని వాడుతున్నారు. దాంతోపాటు %ుణజక్రూ, ుజజుూ% అనే మరో రెండు ఫ్లేమ్ రిటార్డెంట్లను కూడా ఉపయోగిస్తున్నారు. ఈ రసాయనాలు క్యాన్సర్‌కు కారణమవుతున్నాయి. సగటున రోజుకు ఒక గంట కారు జర్నీ చేసినా ఆరోగ్యానికి ప్రమాదమేనని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ ప్రయాణాలు చేసే వ్యక్తులు, పిల్లలపై ఈ ప్రభావం తీవ్రంగా పడుతుందంటున్నారు.



ముఖ్యంగా శ్వాస సంబంధ సమస్యలు ఏర్పడుతాయని చెబుతున్నారు. పిల్లల్లో తక్కువ పెరుగుదల, ఉబ్బసం, నరాల బలహీనత, ఊబకాయం సహా పలు ఇబ్బందులు తలెత్తుతాయంటున్నారు. ఫ్లేమ్ రిటార్డెంట్ల వినియోగంవల్ల పిల్లల్లో శక్తి గణనీయంగా తగ్గుతున్నట్లు పరిశోధకులు వెల్లడించారు. నిజానికి పెద్దల కంటే పిల్లలు ఎక్కువగా శ్వాస తీసుకుంటారు. దీంతో వారి మీద ఫ్లేమ్ రిటార్డెంట్ కెమికల్స్ ప్రభావం అధికంగా ఉంటుంది. వేసవిలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని పరిశోధకులు తెలిపారు. విపరీతమైన వేడి కారణంగా కారు క్యాబిన్‌లో విష రసాయనాలను విడుదల చేసే వాయువులు పెరుగుతాయని వెల్లడించారు. వేసవిలో మరిన్ని శ్వాస సమస్యలు ఏర్పడే అవకాశం ఉందంటున్నారు. పరిస్థితి మరింత తీవ్రమైతే క్యాన్సర్ సోకే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. కారు క్యాబిన్‌లో విడుదలయ్యే విష రసాయనాల నుంచి కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా కాపాడుకోవచ్చు. వీలైనంత వరకు షెడ్లు, గ్యారేజీలలో కార్లు పార్కింగ్ చేసే సమయంలో విండోలు ఓపెన్ చేసి పెట్టాలి. టాక్సిక్ ఫ్లేమ్ రిటార్డెంట్ వాడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. జర్నీకి కొద్ది సేపటి ముందు కారు అద్దాలు ఓపెన్ చేయాలి

# కొరియా ద్వీపకల్పంలో యుద్ధమేఘాలు..

కొరియా ద్వీపకల్పంలో యుద్ధమేఘాలు అలుముకుంటున్నాయి. ఉత్తర కొరియా, దక్షిణ కొరియా మధ్య మరోసారి ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. దక్షిణ కొరియాపై పూర్తి స్థాయి యుద్ధానికి దిగేందుకు ఉత్తర కొరియా సిద్ధమవుతున్నదనే వార్తలు వస్తున్నాయి. గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలు ఈ వార్తలకు బలాన్ని చేకూరుస్తున్నాయి. దక్షిణ కొరియా సైతం ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నదని తెలుస్తున్నది. ఇప్పటికే ఒకవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, మరోవైపు మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్-లెబనాన్,ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు కొరియాలోనూ యుద్ధం ముంచుకొచ్చే పరిస్థితులు కనిపిస్తుండటం ఆందోళనకరంగా మారింది. ముఖ్యంగా ఉత్తర కొరియాకు చైనా, రష్యాతో సంబంధాలు ఉండటం, దక్షిణ కొరియాకు అమెరికా మద్దతు ఉండటంతో ఇరు కొరియా దేశాల మధ్య యుద్ధం తలెత్తితే పర్యవసానాలు తీవ్రంగా ఉండే ప్రమాదం ఉంది. ఉత్తర కొరియాను ఆ దేశాధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ యుద్ధానికి సిద్ధం చేస్తున్నట్టు కనిపిస్తున్నది. గత వారం రోజుల్లో 14 లక్షల మంది యువత తమ ఆర్మీలో చేరారని ఆ దేశం ప్రకటించింది. రెండు రోజుల్లోనే 10 లక్షల మంది స్వచ్ఛందంగానే సైన్యంలో చేరారని చెప్పింది. దీనికి సంబంధించిన చిత్రాలను ఆ దేశ మీడియా విడుదలకూడా చేసింది. మరోవైపు దక్షిణ కొరియాను శత్రుదేశంగా పేర్కొంటూ ఏకంగా రాజ్యాంగ సవరణ చేసింది. 'ఉత్తర కొరియా రాజ్యాంగ అవసరాలకు అనుగుణంగా, అనివార్యమైన, చట్టబద్ధమైన చర్య ఇది' అంటూ



కిమ్ ప్రభుత్వం తన చర్యలను సమర్థిం చుకుంది. దక్షిణ కొరియాను ప్రధాన శత్రువుగా ఈ ఏడాది జనవరిలో కిమ్ జోంగ్ ఉన్ ప్రకటించగా, ఇందుకు అనుగుణంగా ఇప్పుడు రాజ్యాంగ సవరణ చేశారు. ఇరు దేశాలను కలిపే రోడ్డు, రైలు మార్గాలను సైతం ఉత్తర కొరియా పేల్చేస్తున్నది. అణ్వాయుధాల్లో కీలకమైన యురేనియం ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని సైతం గత నెల అధికారులకు కిమ్ ఆదేశాలు ఇచ్చారు. అణ్వాయుధ సంపత్తిని పెంచాలని ఆయన సూచించారు. ఇరు కొరియా దేశాల మధ్య ఏడు దశాబ్దాలుగా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.

# హమాస్ చీఫ్ సిన్వార్ స్థానాన్ని చేపట్టేదెవరు..? రేసులో పలువురి పేర్లు

ఇజ్రాయెల్‌తో పోరులో హమాస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిలో ప్రధాన వ్యూహకర్తగా వ్యవహరించిన ఆ మిలిటెంట్ గ్రూప్ అధినేత యహ్యా సిన్వార్ ను ఐడీఎఫ్ మట్టుబెట్టింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ ధ్రువీకరించింది. గాజాలోని రఫా పట్టణంపై ఐడీఎఫ్ ఈ నెల 7న చేసిన దాడిలో సిన్వార్ హతమైనట్టు ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ మంత్రి కట్జ్ నిర్ధారించారు. యహ్యా సిన్వార్.. హమాస్ మిలిటరీ విభాగంలో



కీలక వ్యక్తిగా ఎదిగారు. ఐడీఎఫ్ దాడుల్లో సిన్వార్ మృతి చెందడం ఆ గ్రూప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లైంది. ఇప్పుడు ఆ మిలిటెంట్ గ్రూప్‌ను ముందుండి నడిపించేది వెరన్నదానిపై విస్తృతంగా చర్చ నడుస్తోం ది రేసులో పలువురు ఉన్నత స్థాయి నేతల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ఇందులో హమాస్ వ్యవస్థాపకుల్లో ఒకరైన మహమ్మద్ అల్ జహర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయన హమాస్ గ్రూప్‌ను ముందుండి నడిపిస్తాడని వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో సిన్వార్ సోదరుడు మహమ్మద్ సిన్వార్ పేరు సైతం ప్రచారంలో ఉంది. హమాస్ పొలిటికల్ బ్యూరో సీనియర్ సభ్యుడు మౌసా అబు మార్జౌక్, హమాస్ మిలిటరీ వింగ్ కమాండర్ మొహమ్మద్ దీఫ్, హమాస్ పొలిటికల్ బ్యూరో ఖలీల్ అల్ హయ్యా, ఖలేద్ మషాల్ సహా పలువురి పేర్లు ప్రచారంలో ఉన్నాయి. 1962లో జన్మించిన సిన్వార్ గాజాలోని ఇస్లామిక్ యూనివర్సిటీ ఆందోళనల్లో పాల్గొనడంతో ఇజ్రాయెల్ 1980లో అరెస్ట్ చేసింది. గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత ఇజ్రాయెల్‌పై పోరాటానికి ఆయుధాల ప్రయోగంలో శిక్షణ పొందిన వారిని నియమించి ఒక సంస్థను స్థాపించాడు. కాసమ్‌బ్రిగేడ్స్‌గా పేరొందిన ఆ గ్రూప్ తర్వాత హమాస్ మిలటరీ వింగ్‌గా మారింది. అనంతరం అతడిని అరెస్ట్ చేసిన ఇజ్రాయెల్ 426 ఏండ్ల జైలు శిక్ష విధించింది. 23 ఏండ్లు అతను ఇజ్రాయెల్ జైలులో గడిపాడు. 2011లో ఖైదీల ఒప్పందంతో విడుదలయ్యాడు. 2014లో హమాస్‌లో ప్రధాన నేతగా ఎదిగాడు. గత ఏడాది దాడిలో ప్రధాన పాత్ర పోషించాడు. గత ఏడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిలో సిన్వార్ ప్రధాన వ్యూహకర్తగా వ్యవహరించారు. అప్పటి నుంచి ఇజ్రాయెల్ వాంటెడ్ లిస్టులో ఉన్న సిన్వార్ జాడను కనిపె ట్టడం ఇజ్రాయెల్‌కు కష్టతరంగా మారింది. గాజాలో నిర్మించిన సొరంగాల్లో ఆయన ఎక్కువగా ఉండేవారు.

# మనుషుల నిజస్వరూపం బయటపడేది అప్పుడే... అసలు రంగు చూడాల్సిందే..

జీవితం చాలా విచిత్రమైనది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో ఎవరూ ఊహించనట్లే.. ఏ వ్యక్తి ఎలాంటి సందర్భంలో ఏ విధంగా ప్రవర్తిస్తారో కూడా అంచనా వేయలేం. పరిస్థితిని బట్టి వారి నిజస్వరూపం బయటపడుతుంది. మనం ఎంత దూరంగా లేదా దగ్గరగా ఉండాలో హెచ్చరిస్తుంది. అయితే ఇన్నాళ్లు మన పక్కనే ఉండి మంచి అనే మాస్క్ వేసుకుని తిరుగుతున్న వ్యక్తి అకస్మాత్తుగా మాస్క్ తీసేస్తే చాలా మంది తట్టుకోలేరు. కాగా అలాంటి మాస్క్ తీసి.. అసలైన క్యారెక్టర్ ను బయటపెట్టే సందర్భాలు కొన్ని ఉంటాయని చెప్తున్న నిపుణులు.. అవేంటో వివరిస్తున్నారు. అలా జరిగినా కూడా తట్టుకొని నిలబడాలని సూచిస్తున్నారు. లైఫ్ ఎప్పుడు పట్టుపరుపులు మాత్రమే ఇవ్వదు. కొన్నిసార్లు నేలపై ఉన్నావని కూడా గుర్తుచేస్తుంది. అలాంటి సంక్షోభ సమయమే అసలు మిత్రులు, నకిలీ దోస్తులు, దగ్గరి బంధువులు దూరం పెట్టడం, దూరపు చుట్టాల్లోనూ దగ్గరితనం కనిపించడం చూపిస్తుంది. ఇలాంటి గందరగోళ సమయాల్లోనే మనిషి నిజమైన రంగులను ప్రదర్శించే అవకాశం ఉంటుంది. అంతేకాదు ఒక వ్యక్తి సంక్షోభం సమయంలో ప్రతిస్పందించే విధానం కూడా ఈ కోవలోకే వస్తుంది. పరిస్థితికి భయపడుతున్నాడా? ప్రశాంతంగా సంయమనంతో ఉన్నాడా? బాధ్యత తీసుకుంటాడా లేక ఎదుటివారిపై నిందలు వేస్తాడా? అనేది నిర్ణయిస్తుంది. జీవితంలో ఎదురయ్యే నైతిక సందిగ్ధత.. మన విలువలు, సూత్రాలను నిజంగా పరీక్షించే క్షణం. కడుపున పుట్టిన వారు అయినా.. కన్న తల్లిదండ్రులు అయినా.. తప్పు చేస్తే తప్పు అని చెప్పేంత గొప్ప గుణం కలిగి ఉంటామా లేదా అనేది చెప్తుంది. ఎలాంటి పరిస్థితి ఎదురైనా నిజాయితీకి కట్టుబడి ఉంటామా లేక అసౌకర్య పరిస్థితికి తలొగ్గి తప్పును కప్పి పుచ్చుతామా అనేది నిర్ధారిస్తుంది. సౌలభ్యం, సంస్కారం మధ్య ఏది ఎంచుకుంటామో.. మన వ్యక్తిత్వం ఏంటో ఈ నైతిక సందిగ్ధత బయటపెడుతుంది. ఒక వ్యక్తి నిజమైన వ్యక్తిత్వం బయటపడేది ఊహించని శక్తిని పొందిన సమయం. అకస్మాత్తుగా అధికారం లేదా నియంత్రణ శక్తిని పొందితే వారి ప్రవర్తన నాటకీయంగా మారుతుంది. యజమానిగా అధికారం చెలాయిస్తారా లేక తమ పవర్ ను బాధ్యతాయుతంగా, న్యాయం కోసం ఉపయోగిస్తారా తెలుపుతుంది. తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు దయ, వినయం కలిగి ఉండటం సులభం. కానీ అగ్రస్థానంలో ఉన్నప్పుడు ఎలా వ్యవహరిస్తారనేది మీ అసలైన క్యారెక్టర్ ను రివీల్ చేస్తుంది.లైఫ్ ఎప్పుడు పట్టుపరుపులు మాత్రమే ఇవ్వదు. కొన్నిసార్లు నేలపై ఉన్నావని కూడా గుర్తుచేస్తుంది. అలాంటి సంక్షోభ సమయమే అసలు మిత్రులు, నకిలీ దోస్తులు, దగ్గరి బంధువులు దూరం పెట్టడం, దూరపు చుట్టాల్లోనూ దగ్గరితనం కనిపించడం చూపిస్తుంది. ఇలాంటి గందరగోళ సమయాల్లోనే మనిషి నిజమైన రంగులను ప్రదర్శించే అవకాశం ఉంటుంది. అంతేకాదు ఒక వ్యక్తి సంక్షోభం సమయంలో ప్రతిస్పందించే విధానం కూడా ఈ కోవలోకే వస్తుంది. వైఫల్యం మనిషిని ఉత్తమంగా పరీక్షించే పరిస్థితి. జీవితం మన చేతుల్లో ఉన్నప్పుడు మనోహరంగా, సానుకూలంగా ఉండటం సులభం. కానీ ఎదురుదెబ్బలు తగిలినప్పుడే మన నిజస్వరూపం బయటపడుతుంది. వైఫల్యం ఎదుర్కొన్నప్పుడు తప్పుకుంటారా లేక మళ్లీ ప్రయత్నిస్తారా? తమ చర్యలకు బాధ్యత వహిస్తారా లేదా ఇతరులను నిందిస్తారా? తప్పుల నుండి నేర్చుకుంటారా లేదా పునరావృతం చేస్తారా? అనేది తెలుస్తుంది. మొత్తానికి ఓటమి మన స్థితిస్థాపకత, సంకల్పాన్ని పరీక్షిస్తుంది. ఇది మన వేషాలను తీసివేసి, నిజమైన రంగులను బయటకు తెస్తుంది. ఒక వ్యక్తి అసలు



రంగు బయటపెట్టే పరిస్థితుల్లో ఒత్తిడి ఒకటి. ఇది ముఖం వెనుక ఉన్న మాస్క్ తొలగించి.. అత్యంత ప్రామాణికమైన స్వభావాలను బహిర్గతం చేస్తుంది. ఒత్తిడిలో ఉన్నప్పుడు కొంతమంది చిరాకు, అసహనానికి గురవుతారు, మరికొందరు ప్రశాంతంగా, కంపోజ్‌గా ఉంటారు. కొందరు వెనక్కి వెళ్లి తమను తాము ఒంటరిగా చేసుకోవచ్చు. ఇంకొందరు మద్దతు కోసం చేరుకోవచ్చు.ఈ సవాలు సమయాల్లో ఒత్తిడితో మనకు ఇష్టం ఉన్నా లేకపోయినా నం ఎలా స్పందిస్తామో మన క్యారెక్టర్ ను డిసైడ్ చేస్తుంది. ఉదాహరణకు ఉన్న ఊరును వదిలి వెళ్లాలనేది ఆకస్మిక నిర్ణయం అయినప్పుడు కొందరు భయపడతారు. వెళ్లేందుకు సంకోచిస్తారు. ఇంకొందరు దాన్ని సవాలుగా స్వీకరిస్తారు. మరో మెట్టు ఎదిగేందుకు వాడుతారు. అంటే ఈ పరిస్థితి బలం, స్థితిస్థాపకత, వృద్ధికి వారి సామర్థ్యాన్ని వెల్లడిస్తుంది.

# ఇసుక రవాణాలో వసూళ్ల దందా?



హిందూపురం: **జూలై 04, (తెలంగాణ దిశ)** :హిందూపురం సమీపంలోని పెన్నానదిలో ఇసుక వసూళ్ల దందా కొనసాగుతోంది. స్థానికంగా ఉన్న కొంతమంది నది, నదీ తీర ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకొని ఇక్కడి నుంచి ఇసుక తరలిస్తే తమకు కప్పం కట్టాల్సిందేనని ఎద్దుల బండి నుంచి రూ.200, ట్రాక్టర్‌లలో ఇసుక తరలిస్తే రూ.500 వసూలు చేస్తున్నారు. రెండు నెలల నుంచి ఈ వసూళ్ల దందా నిరాటకంగా కొనసాగుతోంది. సూగూరు, పోచనపల్లి, సంజీవరాయనపల్లి గ్రామాలు పట్టణానికి సమీపంలో ఉన్నాయి. ఈ గ్రామాలకు పెన్నానది దగ్గరగా ఉండటంతో కొందరు దీన్ని అవకాశంగా చేసుకొని పెద్దఎత్తున సొమ్ము చేసుకొంటున్నారు. పట్టణంలో ప్రైవేట్ ఇళ్ల నిర్మాణాలు, ఇతర కార్యక్రమా లు జరుగుతుండటంతో ఇసుకకు అధిక డిమాండ్ ఉంది. పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో రహస్యంగా ఇసుక డంప్‌లు కూడా ఏర్పాటు చేసుకొన్నారు. ఇలా రెండు మాసాల వ్యవధిలోనే ఒక్కొక్కరు రూ.లక్షలు వసూలు చేసి సొమ్ముచేసుకొంటున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అధికారులు సత్వర చర్యలు తీసుకొని దీనిని కట్టడి చేయకపోతే పెన్నానదిలోని తరలిపోయే అవకాశాలు లేకపోలేదు. ఈ విషయంపై డీఎస్పీ మహేశ్‌ను వివరణ కోరగా దృష్టి సారించి అక్రమ వసూళ్లకు పాల్పడే వారిపై చర్యలు తీసుకొంటామన్నారు.

# లెబనాన్‌పై దాడులు మానవ హక్కుల ఉల్లంఘనే..!



ఐరాస: లెబనాన్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు అంతర్జాతీయ మానవహక్కుల చట్టాలను ఉల్లంఘించడమేనని ఐరాస శరణార్థుల హైకమిషనర్ ఫిలిప్పో గ్రాండి వ్యాఖ్యానించారు. సాధారణ పౌరులను చంపడంతో పాటు మౌలిక సదుపాయాలు లక్ష్యంగా ఇజ్రాయిల్ బాంబు దాడులతో లెబనాన్‌పై విరుచుకుపడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన లెబనాన్ మీడియాతో మాట్లాడారు. ఇజ్రాయిల్ వైమానిక దాడులు అంతర్జాతీయ మానవహక్కుల చట్టాలను ఉల్లంఘించడంతో పాటు మానవతా కార్యకలాపాలను ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. ఇరాన్ మద్దతు గల హిజ్బుల్లా లక్ష్యంగా పేర్కొంటూ ఇజ్రాయిల్ చేపడుతున్న వైమానిక, భూతల దాడులతో లెబనాన్‌లో సుమారు 12 లక్షల మంది నిరాశ్రయులయ్యారని అన్నారు. ఇజ్రాయిల్‌కు మద్దతుగా ఉన్న అన్ని దేశాలతో పాటు, సాయం అందిస్తున్నవారు ఈ రోజు గాజాలో, లెబనాన్‌లో జరుగుతున్న మారణహోమాన్ని అపాలని అన్నారు. లెబనాన్‌లో వివిధ ప్రదేశాలలో ప్రభావితమైన ఆరోగ్య సదుపాయాలతో పాటు మానవ హక్కుల తీవ్రమైన ఉల్లంఘనల గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ తనకు వివరించిందని గ్రాండి తెలిపారు. పౌరుల నివాసాలపై దాడులు కూడా ఉల్లంఘనలేనని అన్నారు. దాడులతో 2,20,000 మంది సిరియా మీదుగా లెబనాన్ సరిహద్దు దాటారని, వీరిలో 70 శాతం మంది సిరియన్లు, 30 శాతం మంది లెబనాన్ వాసులు ఉన్నారని అన్నారు. అయితే ఇవి ప్రాథమిక అంచనా మాత్రమేనని చెప్పారు. గత సిరియా ప్రధాన సరిహద్దు మస్నాపై ఇజ్రాయిల్ దాడులతో విరుచుకుపడిందని, అయితే ప్రజల వలసలు కొనసాగుతున్నాయని అన్నారు. తిరిగి తమ నివాసాలకు చేరుకుంటున్న సిరియన్లకు తగిన భద్రత, కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఇప్పుడు సిరియా ప్రభుత్వంపై ఉందని అన్నారు.పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు ఇరాన్ మరింత ఆజ్యం పోస్తుందా? అందులో భాగాంగానే తాజాగా అణు పరీక్షలు నిర్వహించిందా? రాత్రి ఇరాన్, ఇజ్రాయెల్ భూభాగాల్లో దాదాపు ఒకే సమయంలో భూకంపం సంభవించడం ఈ అనుమానాలకు మరింత తావిస్తోంది.స్థానిక కాలమాన ప్రకారం రాత్రి 10.45 నిమిషాలకు ఇరాన్ లోని అరదాన్ నగర సమీపంలో సంభవించిన భూకంపం తీవ్రత 4.5గా నమోదు అయ్యింది. అక్కడికి 110కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇరాన్ రాజధాని టెహ్రాన్ లో కూడా ఈ ప్రకంపనలు వచ్చాయని అమెరిక భౌతిక సర్వే విభాగం ధ్రువీ కరించింది. తర్వాత కొద్ది నిమిషాలకు ఇజ్రాయెల్ లోనూ భూ ప్రకంపనలు వచ్చాయి.

ఇది భూకంపం కాదని..కచ్చితంగా భూగర్భ అణు పరీక్షల పర్యవసానమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. భూకంపం సంభశించింది కూడా అణు ప్లాంట్ కు అతి సమీపంలోనే అంటూ వస్తున్న వార్తలు ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుతున్నాయి. భూకంప కేంద్రం ఉపరితలానికి కేవలం 10 కిలోమీటర్ల లోపల ఉండటం చూస్తుంటే భూగర్భ అణు పరీక్షలు జరిగే ఉంటాయని అంటున్నారు.ట్విట్టర్ వేదికగా ఓ నెటిజన్ గత రాత్రి ఇరాన్ అణుబాంబు ప్రయోగించిం ది. సెమ్నాన్ సమీపంలో ఉపరితలం నుంచి 10కి.మీ కింద టెస్ట్ బాంబులను ప్రయోగించారు. దాని ఫలితంగానే 4.6 భూకంప తీవ్ర నమోదు అయ్యిందని పేర్కొన్నాడు. ఇరాన్ భూకంపం ఇజ్రాయెల్ ను భయపెట్టింది. ఇజ్రాయెల్ ఇరాన్ పై దాడి చేస్తుందా లేదా. ఏ దేశము కూడా అణుశక్తితో చెలగాటం ఆడకూడదంటూ మరో నెటిజన్ కామెంట్ చేశారు.

# యువతులకు బాసట.. ఉపాధిలో ఊరట..!



**జూలై 04, (తెలంగాణ దిశ)** :కాకినాడ :డ్వాక్రా మహిళల కుటుంబాల్లో విద్యావంతులైన యువతుల స్వయం ఉపాధికి అడుగులు పడుతున్నాయి. చదువుకుని ఖాళీగా ఉన్న అలాంటి వారిని గుర్తించి, వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. వీరి కోసం కొత్తగా ఇరుగుపొరుగునే వ్యాపారం (నైబర్‌హుడ్ బిజినెస్) విధానాన్ని తీసుకురాబోతోంది.. చదువుకుని నిరుద్యోగులుగా ఉన్న మహిళలు, యువతులతో ప్రత్యేకంగా డ్వాక్రా తరహాలో సంఘాలను ఏర్పాటు చేయాలనేది లక్ష్యం. తదుపరి దశలో డ్వాక్రా మహిళల కుటుంబాల్లోని పురుషులు, యువకులకూ విస్తరించాలని యోచిస్తున్నారు. ఇందులో భాగంగా కాకినాడ జిల్లాలో నైబర్‌హుడ్ బిజినెస్ విధానంపై డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో సెర్ప్ సిబ్బంది సర్వేపూర్తి చేశారు. 1,123 గ్రామ సంఘాల్లోని 39,524 డ్వాక్రా సంఘాలకు చెందిన 4,08,198 మంది సభ్యులపై ఈ సర్వే జరిగింది. 56,108 మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి కల్పించాలని కోరారు. ఆసక్తి ఉన్న మహిళలు, యువతులకు ఉపాధి కల్పించేందుకు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈ) శాఖతో అనుసంధానం చేయనున్నారు. ఇంటి నుంచి దూరం వెళ్లకుండా ఎక్కడికక్కడ వారి ఆసక్తికి అనుగుణంగా స్వయం ఉపాధి కల్పించాలన్నదే నైబర్‌హుడ్ బిజినెస్ లక్ష్యం.వీరిని గ్రూపులుగా ఏర్పరచి, సహకార సంఘాల కింద రిజిస్టర్ చేస్తారు. చదువుకు అనుగుణంగా 12 రకాల విభాగాల్లో 49 జీవనోపాధులు కల్పిం చేలా క అందిస్తారు.

పదో తరగతి లోపు: 2,35,390 పదో తరగతి: 60,322 ఇంటర్ – 17,358 డిగ్రీ–4,039 పీజీ –896 సాంకేతిక విద్యావంతులు : 325 నిరక్షరాస్యులు : 89, 596 త్వరలో యూనిట్ల మంజూరు

నైబర్‌హుడ్ బిజినెస్ సర్వేలో స్వయం ఉపాధికి ఆసక్తి చూపిన వారికి త్వరలో యూనిట్లు మంజూరు చేస్తారు. ఈలోగా గుర్తించిన వారి ఆసక్తికి అనుగుణంగా యూనిట్లను ప్రతిపాదిస్తాం.

# కుంటుపడుతున్న పట్టణాభివృద్ధి..?



**జూలై 04, (తెలంగాణ దిశ)** :రాయదుర్గం,జిల్లాలోని నగరపాలక, పురపాలక సంఘాల్లో కొన్ని నెలలుగా పన్నుల వసూళ్లు మందగించాయి. ఫలితంగా ఖజానాలు ఖాళీ అవుతున్నాయి. కొన్నింటిలో లక్ష్యాలు అధిగమించినా.. ఎక్కువ మున్సిపాలిటీల్లో వెనుకబడ్డాయి. దాంతో పట్టణాభివృద్ధి కుంటుపడుతోంది. రోడ్లు, మురుగు కాలువలు వంటి పనులకు ప్రభుత్వ గ్రాంట్లపై ఆధారపడాల్సి వస్తోంది. గత వైకాపా పాలనలో వివిధ పథకాల కింద చేపట్టిన అభివృద్ధి పనులు కూడా పడకేశాయి. వాటిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయమూ తీసుకోకపోవడంతో పట్టణాభివృద్ధిపై అనిశ్చితి నెలకొంది. పురపాలక సంఘాల్లో కొన్నేళ్లుగా పారిశుద్ధ్య కార్మికుల నియామకాలు జరగడం లేదు. దాంతో ఔట్‌సోర్సింగ్ కార్మికులను నియమించారు. వారికి సాధారణ నిధులతోనే జీతాలు ఇవ్వాల్సి వస్తుంది. ఎక్కువ భాగం నిధులు వారి జీతాలకే సరిపోతుంది. వీధి దీపాలకు ప్రతినెలా ఎల్‌టీ(లోటెన్షన్), నీటి నిర్వహణకు అయ్యే హెచ్‌టీ(హైటెన్షన్) బిల్లులు కూడా రూ.లక్షల మేర చెల్లించాల్సి ఉంటుంది. పారిశుద్ధ్య నిర్వహణకు మందులు, పరికరాలు, డీజిల్ బిల్లులు, తాగునీటి శుద్ధికి కోలరిన్ గ్యాస్, ఆలం కొనుగోళ్లు, విద్యుత్తు నియంత్రికలు, మోటార్లు, లీకేజీ మరమ్మతులు, మున్సిపల్ ఖర్చులకు పన్నులపైనే ఆధారపడాల్సి ఉంటుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 12 పురపాలక సంఘాలు ఉన్నాయి. గత ఏప్రిల్ ఒకటి నుంచి సెప్టెంబర్ నెలాఖరు వరకు అర్ధ భాగం, అక్టోబరు 1 నుంచి 2025 మార్చి నెలాఖరు వరకు రెండో అర్ధ భాగం ఆయా పట్టణాల్లో వార్షిక పన్నులు వసూలు చేస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక సంవత్సరంలో అర్ధ భాగం పూర్తయ్యింది. సాధారణ ఎన్నికలు, ఉద్యోగుల బదిలీలు, కరవు పరిస్థితులతో వ్యాపారాలు తగ్గటం, ఇసుక కొరతతో పనులు లేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొని రెండో అర్ధ భాగంలో చెల్లిస్తామనుకోవటం తదితర కారణాలతో పన్నులు వసూలు కాలేదు. ఆస్తి పన్ను వసూళ్లు నిర్దేశిస్తాం. ఎక్కువ బకాయిలు చెల్లించని వంద మంది జాబితాలు సిద్ధం చేసి, వసూలు చేస్తాం. మూడేళ్లకు పైబడి బకాయిదారులపై ఛార్జిషీట్లు దాఖలు చేసి కోర్టుకెళతాం. రెవెన్యూ రికవరీ యాక్టు కింద ఆస్తుల జప్తునకు చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ కార్యాలయాలకు సంబం ధించిన పన్నుల బకాయి వసూళ్లు చేపడతాం.

# సరకుల మూట.. పొదుపు బాట



కళ్యాణదుర్గం: రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘాల (ఎఫ్‌పీవో) సభ్యులు వినూత్నంగా ఆలోచించారు. గ్రామాల్లో 'రైతు అంగడి' ఏర్పాటు చేసి పండగల పూట నిత్యావసర సరకులు విక్రయిస్తున్నారు. వారి ప్రయత్నం సత్ఫలితాన్నిస్తోంది. ఆ వచ్చిన లాభాలను పొదుపు చేస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నారు. జిల్లాలోని కళ్యాణదుర్గం, కూడేరు, కుందుర్పి, బెళుగుప్ప, శెట్టూరు, రాప్తాడు, ఆత్మకూరు మండలాల్లో 14 రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘాలు(ఎఫ్‌పీవో) ఉన్నాయి. వాటిలో 5వేల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. వీరంతా సమావేశమై పండగల సమయంలో కాస్త తక్కువ ధరకే ఓ కుటుంబానికి సరిపడే నిత్యావసరాలు విక్రయించాలని ఆలోచించారు. వీరికి ఏఎఫ్ ఎకాలజీ ప్రోత్సాహం అందిస్తోంది. మొత్తం రూ.14 లక్షల విలువైన 16 రకాల సరకులను హోల్‌సేల్‌గా కొనుగోలు చేశారు.

వాటిని ఓ సంచిలో ఉంచి దసరా కిట్‌గా తయారు చేశారు. కిట్లను గ్రామాల్లో 'రైతు అంగడి' ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. ఇప్పటి వరకు 1000 కిట్లు తయారు చేశారు. ఒక్కోటి రూ.700కు అమ్ముతున్నారు. ఒక్కో కిట్టుపై రూ.50 లాభం వచ్చేలా నిర్ణయించారు. అది కూడా వారి ఎఫ్‌పీవోల పొదుపులోకి చేరనుంది. దీపావళి నాటికి 3వేల కిట్లు విక్రయించాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారు. పండగకు అవసరమైన సరకులు కొనేందుకు గ్రామీణులు పట్టణాలకు వెళ్లాల్సి వస్తుంది. అందుకు వారు పనులు వదులుకుని, ఓ రోజంతా కేటాయించాలి. పైగా వ్యయ ప్రయాసకులోను కావాల్సి వస్తుంది. దీన్ని గుర్తించిన ఎఫ్‌పీవోలు పండగ సరకులను కిట్లుగా తయారు చేసి స్థానికంగా విక్రయిస్తున్నారు. ప్రజలు సైతం కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

# ఉచిత శిక్షణ.. ఉపాధికి నిచ్చిన



కల్లూరు: వివిధ అంశాల్లో తీర్ఫిదునిస్తోంది. శిక్షణతో సరిపెట్టక అర్హులైనవారికి రుణాలిచ్చి తమ కాళ్లపై తాము నిలబడేలా తీర్చిదిద్దుతోంది. ఇప్పటికే వేలాది మంది శిక్షణ తీసుకుని స్వయం ఉపాధి సాధించడం విశేషం. కర్నూలు నగరంలో కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను 2003లో ప్రారంభించారు. అప్పటినుంచి గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు నిరంతరం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 10,13,30 రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. ఈ సమయంలో వారికి ఉచిత భోజనం, వసతి సదుపాయం కల్పిస్తారు. ప్రతి నెలా ఏదో ఒక రంగంలో తర్ఫీదు ఇస్తుంటారు. యువతలో నైపుణ్యాలను వృద్ధి చేసి స్వయం ఉపాధి కల్పించడమే సంస్థ ముఖ్య ఉద్దేశం. సంస్థ ప్రారంభించినప్పటి నుంచి నేటివరకు 8,788 మందికి శిక్షణ ఇచ్చారు. ఇందులో పురుషులు 2,291 మంది,మహిళలు 6,497 మంది ఉన్నారు. 2,401మందికి బ్యాంకు రుణ సదుపాయం కల్పించారు. పురుషులకు ద్విచక్రవాహన మరమ్మతులు, సర్వీసింగ్, చరవాణుల రిపేరు, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, ఎలక్ట్రికల్ హోం వైరింగ్, ప్లంబింగ్, శానిటరీ, ఎలక్ట్రికల్ మోటారు రీవైండింగ్, టైలరింగ్, డ్రస్ డిజైనింగ్ ఫర్ మెన్, సీసీటీవీ కెమెరా ఇన్‌స్టలేషన్ సర్వీసింగ్, కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్, పాడిపరిశ్రమ, వర్మీ కంపోస్టు తయారీ, గొర్రెల పెంపకం తదితర వాటిపై శిక్షణ ఇస్తారు. మహిళలకు టైలరింగ్, డ్రస్ డిజైనింగ్, బ్యూటీషియన్, పెళ్లికుమార్తె మేకప్, మెహందీ వర్క్, జ్యూట్ బ్యాగుల తయారీ, మగ్గం, ఫ్యాబ్రిక్, పెయింటింగ్ తదితర వాటిల్లో శిక్షణ ఉంటుంది. కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఆయా వృత్తిలో శిక్షణ పొందాలంటే ముందుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఏఏ రంగాలలో శిక్షణ ఇస్తారో సంస్థ ప్రతినిధులు ముందుగా పత్రికా ప్రకటనల ద్వారా, గ్రామాల్లో పొదుపు సంఘాల ద్వారా, ఆయా ప్రభుత్వ శాఖలు, సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం ఇస్తారు.

మరిన్ని వివరాలకు కల్లూరు తహసీల్దారు కార్యాలయం సమీపంలోని సంస్థ కార్యాలయంలో ప్రతినిధులను సంప్రదించవచ్చు. సంస్థలో నిరంతరం శిక్షణ కార్యక్రమాలు జరుగుతుంటాయి. తూతూమంత్రంగాకాక వృత్తిపై పట్టు సాధించేలా ఉంటుంది. ప్రాక్టికల్స్ సైతం నిర్వహిస్తారు. అందులో ఉత్తీర్ణత సాధిస్తే ధ్రువపత్రం ఇస్తారు. దీనిద్వారా బ్యాంకుల నుంచి రుణం పొంది స్వయం ఉపాధిలో రాణించేందుకు అవకాశముంటుంది. ఆసక్తి కలిగిన వారికి రుణాలు మంజూరు చేయించి ఆర్థిక తోడ్పాటు అందిస్తుంటారు. దీంతోపాటు శిక్షణ పూర్తైన తర్వాత యువతకు.. ఆయా వృత్తులకు సంబంధించిన కిట్లను సైతం ఉచితంగా అందజేస్తున్నారు.

## విచారణలో పట్టు.. వీడనున్నగుట్టు..?



కుక్కునూరు: వైకాపా హయాంలో రూ.13 కోట్ల విలువైన రాయితీపై అందించిన ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాల గుట్టును అధికారులు విప్పనున్నారు. అవి క్షేత్ర స్థాయిలో ఉన్నాయో.. లేవో పరిశీలించి నివేదిక అందజేయాలని ఎన్డీయే ప్రభుత్వం వ్యవసాయ శాఖను ఆదేశించింది. ఈ నేపథ్యంలో గత నెలలో అధికారులు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. చాలాచోట్లలబ్ధిదారుల వద్ద అవి లేవని తేలింది. నిబంధనల ప్రకారం రైతుభరోసా కేంద్రాల్లో ఉంచి,అవసరమైన రైతులకు తక్కువ ధరకు అద్దెకివ్వాలన్నది నిబంధన. కానీ లబ్ధిదారులంతా వైకాపా నాయకులు కావడంతో ట్రాక్టర్లు సహా పరికరాలన్నీ వారి ఇళ్లకే చేరాయి. కొన్నిచోట్ల ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన వాటిని బినామీల పేరుతో చేజిక్కించుకున్నట్లు తేల్చారు. 10శాతం చెల్లిస్తే చాలు..ధరలో కేవలం 10శాతం చెల్లిస్తే చాలు ట్రాక్టర్లు, ఇతర పరికరాలు అప్పట్లో అప్పగించారు. ఇందులో 50 శాతం బ్యాంకు రుణం, 40శాతం ప్రభుత్వ రాయితీగా ఉంది. పూర్తి లాభసాటి వ్యవహారం కావడంతో నాయకులే లబ్ధిదారులయ్యారు. నిబం ధనలు పాటించాల్సిన వ్యవసాయశాఖ అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి తలొగ్గింది. ఇదీ లక్ష్యం.. రైతు సేవా కేంద్రాల(గత ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాలు) పరిధిలో కస్టమ్ హైరింగ్ కేంద్రాలుఏర్పాటు చేసి పథకం అమలు చేశారు.

# పారిశుద్ధ్య కార్మికుల బతుకులు మార్చలేరా..?



'దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఎంత ప్రధానమో, ప్రజా శ్రేయస్సుకు శుభ్రతతో కూడిన పారిశుధ్యం అంతే ప్రాణ ప్రధానం' అని వందేళ్ల క్రితమే గాంధీ పిలుపునిచ్చారు. అంతేకాదు! ఇంట్లోని మరుగుదొడ్డి, వంటగది శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నొక్కి చెప్పారు. పారిశుధ్య (సఫాయి) కార్మికులు కోడి కూతకు ముందే అపరిశుభ్ర పరిసరాలను, దుర్గంధమయమైన కాలనీలను శుభ్రపరిస్తేనే కదా! ఉదయానికల్లా అందమైన రోడ్లు, వాడలు, కూడళ్లు శుభ్రంగా కళకళలాడేది? వారి సేవలు అనన్య సామాన్యం. పాలకులు మారినా వారి జీవితాల్లో మార్పు లేదు. ఇళ్లూ వాకిళ్లతో పాటు పరిసరాలు, గ్రామాలు, పట్టణాలు, నగరాల పరిశుభ్రత పైనే ప్రజారోగ్యం ఆధారపడి ఉంటుంది. స్వతంత్ర భారతంలో 1981 నాటికి ఒక్క శాతం గ్రామీణ కుటుంబాలకే పారిశుధ్య సదు పాయాలు అందుబాటులో ఉండేవి. 1986లో గ్రామీణ పారిశుధ్య కార్యక్రమం ప్రారంభించారు. 1999లో సంపూర్ణ పారిశుధ్య ఉద్యమంగా మారింది. 2012 నాటికి పారిశుధ్య వసతులున్న గ్రామీణ కుటుంబాల సంఖ్య 32.7 శాతానికి చేరింది. ఈ నత్తనడక ప్రగతిని వేగవంతం చేయడానికి 2014 అక్టోబర్ 2న, "స్వచ్ఛ భారత్" ప్రారంభిస్తున్నా మన్నారు నాటి, నేటి ప్రధాని మోడీ. పారిశుధ్య పనులు, మరుగుదొడ్ల నిర్మాణంలో, వాడకంలో కొంత మేరకు చైతన్యం వచ్చినప్పటికీ, దేశంలో ఇంకా అనేక ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జన సమస్యలు తీరనే లేదు. ప్రచారార్భాటమే ఎక్కువగా కనిపించింది. "స్వచ్ఛ భారత్" కింద జరుగుతున్న నిర్మాణాల నాణ్యతపై పార్లమెంటరీ స్థాయీ సంఘం అంతేకాదు! ఇంట్లోని మరుగుదొడ్డి, వంటగది శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నొక్కి చెప్పారు. పారిశుధ్య (సఫాయి) కార్మికులు కోడి కూతకు ముందే అపరిశుభ్ర పరిసరాలను, దుర్గంధమయమైన కాలనీలను శుభ్రపరిస్తేనే కదా! ఉదయానికల్లా అందమైన రోడ్లు, వాడలు, కూడళ్లు శుభ్రంగా కళకళలాడేది? వారి సేవలు అనన్య సామాన్యం. పాలకులు మారినా వారి జీవితాల్లో మార్పు లేదు. ఇళ్లూ వాకిళ్లతో పాటు పరిసరాలు, గ్రామాలు, పట్టణాలు, నగరాల పరిశుభ్రత పైనే ప్రజారోగ్యం ఆధారపడి ఉంటుంది. స్వతంత్ర భారతంలో 1981 నాటికి ఒక్క శాతం గ్రామీణ కుటుంబాలకే పారిశుధ్య సదు పాయాలు అందుబాటులో ఉఈ మధ్యనే అసంతృప్తిని వ్యక్తపరిచింది. గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్ల వాడకం తగ్గుతున్నదని ప్రపంచ బ్యాంక్ అధ్యయనం నిరుడు పేర్కొంది. అంటే స్వచ్ఛ భారత్ లక్ష్యాలు ఇంకా సంపూర్ణంగా సాధించలేదనేది వాస్తవం. కానీ మన ప్రధానమంత్రి మాత్రం ఈ ఉద్యమం విజయవంతం అయిందని చెప్పుకుంటున్నారు. స్వచ్ఛ భారత్‌కు పదేళ్లు పూర్తయిన సందర్భంగా పాఠశాలలో పిల్లలతోపాటు చీపురు పట్టి ఊడుస్తూ ఇదే చెప్పుకొచ్చారు. ఈ 'విజయం'లో ప్రధాన భూమిక పోషించిన పారిశుధ్య కార్మికుల మురికి జీవితాల్లో వెలుగులు నింపలేదనేది వాస్తవం. నగరాల్లో, పట్టణాల్లో పారిశుధ్య కార్మికులు చెత్తను డంపింగ్ సైట్లకు చేరుస్తున్నారు. ఇలా గుట్టలు గుట్టలుగా పోగయ్యే చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో శుద్ధి చేయాలన్న ఆశయాలు నెరవేరడం లేదు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా సుమారు 15 వేల ఎకరాల్లో విస్తరించిన 2411 డంపింగ్ సైట్లను శుభ్రం చేయాలి. దేశవ్యాప్తంగా పలు పట్టణాల్లో చెత్త సేకరణ, విభజన జరిగినప్పటికీ పునశ్శుద్ధి చేయడంలో పాలకుల చిత్తశుద్ధి లోపిస్తున్నది. మరోవైపు పారిశుధ్య కార్మికుల ఆర్థిక పరిస్థితి మారడం లేదు. తరతరాలుగా కొన్ని అట్టడుగు, అణగారిన సామాజిక వర్గాల వారే ఈ పనులను చేస్తున్నారు. వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు చాలా అధ్వానంగా ఉన్నాయి. 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని తమ భుజాలపై వేసుకొని దేశ ప్రజలంతా ఆదమరిచి నిద్రపోతున్న వేళ వేకువజామునే లేచి అపరిశుభ్ర పరిసరాలలోని చెత్తలను, దుర్గంధాన్ని శుభ్రం చేస్తున్న పారిశుధ్య (సఫాయి) కార్మికుల మురికి బతుకల్లో వెలుగులు రాలేదు. గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో, మహా నగరాల్లో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల వారే 92 శాతానికి పైగా ఉన్నారు. మురుగు నీటి కాలువలు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేసే సఫాయి కార్మికుల్లో అధిక భాగం వారే ఉన్నారు. మన దేశంలోని నగరాలు, పట్టణాల నుంచి ప్రభుత్వం సేకరించిన సమాచారం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల (యు.టి) నుంచి 3 వేలకు పైగా పట్టణ, నగరపాలక సంస్థల్లో ఉన్న కార్మికుల్లో 91.9 శాతం ఎస్.సి, ఎస్.టి, ఒ.బి.సి ల నుంచే ఉన్నారు. వీరిలో ఎస్.సి వర్గం నుంచి అధికంగా 68.9 శాతం ఉండగా, 14.7 శాతం ఒ.బి.సి లు, 8.3శాతం ఎస్.టి లు ఉన్నారు. 8 శాతం జనరల్ కేటగిరి నుంచి ఉన్నారు. దేశవ్యాప్తంగా 2019 నుంచి 2023 మధ్య ప్రమాదకర పరిస్థితుల్లో మురుగు కాల్వలను, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేస్తూ 377 మంది చనిపోయారని పార్లమెంటులో ప్రభుత్వం వెల్లడించింది. తరతరాలుగా పారిశుధ్య కార్మికుల మురికి బతుకులను మాత్రం మార్చలేకపో పోతున్నారు. స్వచ్ఛ భారత్ పేరుతో ప్రచారం కోసం సఫాయి కార్మికుల కాళ్లు కడిగి నీళ్లను తల మీద చల్లుకుంటే సరిపోదు.

మల్కాజిగిరి 8 MALKAJGIRI Volume : 3 Issue No. 17 తెలంగాణ దిశ Saturday, July,05,2025 శనివారం, జులై, 05, 2025

# వేగంగా ప్లేట్ లెట్ కౌంట్ పెంచేసే జ్యూస్.. డెంగ్యూ నుంచి త్వరగా రికవరీ అవ్వొచ్చు..



డెంగ్యూ కేసులు పెరుగుతున్నందున కోలుకునేందుకు సరైన ఆహారం కీలకమని గుర్తుంచుకోవడం ముఖ్యం. కొన్ని రకాల పండ్లు, కూరగాయల రసాలు ప్లేట్ లెట్స్ సంఖ్యను పెంచుతాయని.. రోగ నిరోధక శక్తిని బూస్ట్ చేస్తాయని చెప్తున్నారు నిపుణులు. ఇవి వేగంగా కోలుకునేందుకు సహాయపడుతుండగా.. అవేంటో చూద్దాం. బచ్చలికూర, కాలే వంటి ఆకు కూరల్లో విటమిన్ కె సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తం గడ్డకట్టడం, ప్లేట్‌లెట్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. డెంగ్యూ సమయంలో కోలుకోవడానికి సహాయపడుతుంది. బీట్‌రూట్ ఐరన్, ఫోలేట్, యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది, అల్లం, పుదీనా రోగనిరోధక శక్తి, జీర్ణక్రియకు మద్దతు ఇస్తాయి. వీటన్నింటినీ జ్యూస్ గా తీసుకోవడం వల్ల ప్లేట్‌లెట్ పునరుత్పత్తికి సహాయపడుతుంది. గుమ్మడికాయ 'విటమిన్ ఎ'కు అద్భుతమైన మూలం. కాగా ఇది ప్లేట్‌లెట్ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. డెంగ్యూ రికవరీ సమయంలో రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. ఇనుము అధికంగా ఉండే దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ప్లేట్‌లెట్ కౌంట్‌ను మెరుగుపరచడమే కాకుండా, డెంగ్యూ వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. గిలోయ్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరాన్ని డిటాక్సిఫికేషన్ చేస్తుంది. ప్లేట్‌లెట్ ఉత్పత్తికి మద్దతు ఇస్తుంది. ఉసిరి లేదా అల్లంతో కలిపినప్పుడు.. అదనపు యాంటీఆక్సిడెంట్ ప్రయోజనాలను అందిస్తుంది.

బొప్పాయి ఆకు రసం ప్లేట్‌లెట్ కౌంట్‌ను గణనీయంగా పెంచుతుందని.. అలసట, బలహీనత వంటి డెంగ్యూ లక్షణాలను తగ్గిస్తుందని శాస్త్రీయంగా నిరూపించబడింది. గోధుమ గడ్డి క్లోరోఫిల్, విటమిన్స్ కు గొప్ప మూలం. ఇది ప్లేట్‌లెట్ స్థాయిలను పెంచడానికి.. శరీరం పునరుద్ధరణ ప్రక్రియకు మద్దతు ఇస్తుంది. కలబంద శరీరాన్ని డిటాక్సిఫికేషన్ చేయడంలో సహాయపడుతుంది. రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. డెంగ్యూ సమయంలో మెరుగైన ప్లేట్‌లెట్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. 'విటమిన్ సి' సమృద్ధిగా ఉన్న ఆరెంజ్ జ్యూస్ ప్లేట్‌లెట్ పనితీరును మెరుగుపరుస్తుంది. రోగనిరోధక ప్రతిస్పందనను పెంచుతుంది. డెంగ్యూ జ్వరం నుంచి త్వరగా కోలుకునేందుకు హెల్ప్ చేస్తుంది.

# కస్టమర్లూ తస్మాత్ జాగ్రత్త.. మార్కెట్లో విరివిగా నకిలీ ఆలుగడ్డలు..!

ఈ మధ్య కాలంలో కల్తీల బెడద బాగా పెరిగిపోతోంది. దాంతో వినియోగదారులు ఏది కల్తీనో, ఏది స్వచ్ఛమైనదో తేల్చుకోలేక తీవ్ర అయోమయానికి లోనవు తున్నారు. వ్యాపారులు కస్టమర్ల ఆరోగ్యం కంటే వారు వెనకేసుకునే కాసులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ఉప్పు కల్తీ,పప్పుకల్తీ, వంటనూనె కల్తీ, పాలు కల్తీ, బియ్యం కల్తీ, మాంసం కల్తీ, ఆఖరికి తాగే మంచినీళ్లు కూడా కల్తీ. ఇలా అన్నీ కల్తీ మయం అవుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా మరో కల్తీ వెలుగులోకి వచ్చింది. కొత్తగా ఆలుగడ్డలను కూడా కల్తీ చేస్తున్నట్లు అధికారుల తనిఖీల్లో వెల్లడైంది. ఉత్తరప్రదేశ్‌లోని బల్లియాలో ఇటీవల జరిగిన ఫుడ్ సేఫ్టీ అధికారుల రైడింగ్‌లో పెద్ద సంఖ్యలో నకిలీ బంగాళాదుంపలు బయటపడ్డాయి. వాడిపోయిన బంగాళాదుంపలు తాజాగా కనిపించడం కోసంవ్యాపారులు వాటికి కెమికల్స్ పూస్తున్నారు. లాభాల కోసం కక్కుర్తితో వినియోగదారుల ఆరోగ్యాలను ఫణంగా పెడుతున్నారు. కాబట్టి కస్టమర్లు ఆలుగడ్డలు కొనేటప్పుడు కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఏవి నకిలీవో,ఏవీఅసలువో పరిశీలించి కొనుగోలు చేయాలి. అదృష్టవశాత్తు నకిలీ ఆలుగడ్డలను గుర్తించడానికి కొన్ని సులువైన మార్గాలు ఉన్నాయి. నకిలీని ఎలా గుర్తించాలి..? వాసన : నిజమైన ఆలుగడ్డలు సహజమైనమట్టి వాసన కలిగి ఉంటాయి. అందుకు విరుద్ధంగా నకిలీ ఆలుగడ్డలు కృత్రిమమైన రసాయనాల వాసన కలిగి ఉంటాయి. రంగు : ఆలుగడ్డను కత్తిరించి చూడాలి. నకిలీ ఆలుగడ్డ అయితే లోపల,



బయట వేర్వేరు రంగులో కనిపిస్తుంది. స్వచ్ఛమైన ఆలుగడ్డ రంగు లోపల, బయట ఒకేలా ఉంటుంది. నీటి పరీక్ష : ఆలుగడ్డలను నీటిలో వేయడం ద్వారా కూడా ఏది నకిలీనో, ఏది స్వచ్ఛమైనదో గుర్తించవచ్చు. నకిలీ ఆలుగడ్డలు రసాయనాల కారణంగా నీళ్లలో తేలుతూ ఉంటాయి. కానీ స్వచ్ఛమైన, తాజా ఆలుగడ్డలు నీళ్లలో మునిగిపోతాయి. మట్టి : నకిలీ బంగాళాదుంపలపైఉన్న పూత మట్టి నీళ్లలో వేయగానే సులువుగా కరిగిపోతోంది. కానీ స్వచ్ఛమైన ఆలుగడ్డలపై ఉండే సహజమైన మట్టి అంత సులువుగా పోదు. అదిపోవాలంటే గట్టిగా రుద్ది కడగాల్సి వస్తుంది. తొక్క : ఆలుగడ్డలను కడిగేటప్పుడు స్వచ్ఛమైన ఆలుగడ్డలపై ఉండే పొట్టు సులువుగా ఊడిపోతుంది. కానీ నకిలీ ఆలుగడ్డలపై ఉండే పొట్టు వాడిపోవడంవల్ల అంత సులువుగా ఊడదు.

# బీరు తాగితే నిజంగా బరువు పెరుగుతారా?

సన్నగా, బలహీనంగా ఉన్నవారు కనిపించగానే.. రోజుకో బీరు తాగు లావైపోతావు అని సలహా ఇస్తుంటారు. నిజంగా బీరు బరువును పెంచుతుందా? అంటే అవుననే చెప్తున్నాయి అధ్యయనాలు. ఎందుకంటే బీరు కేలరీ ఫ్రీ కానే కాదు. ఇందులో ఉండే కార్బోహైడ్రేట్లు, ఆల్కహాల్, కొవ్వులు.. కేలరీల కంటెంట్‌కు దోహదం చేస్తాయి. ఆల్కహాల్ కంటెంట్, వినియోగించే పదార్థాలు, తయారు చేసే ప్రక్రియ వంటి అంశాలపై ఆధారపడి కేలరీల సంఖ్య మారుతుంది. సాధారణ బీరు దాదాపు 355 ml ఉండవచ్చు, ఇందులో దాదాపు 150 కేలరీలు ఉంటాయి, క్రాఫ్ట్ బీర్లు, స్టౌట్‌లలో మరింత ఎక్కువగా ఉంటాయి. అనేక అధ్యయనాలు బీర్ వినియోగం, బరువు పెరుగుట మధ్య సంబంధాన్ని వివరించాయి. మితమైన బీర్ వినియోగం నేరుగా బరువు పెరగడానికి దారితీయకపోవచ్చు, అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో కేలరీలు పెరగడానికి దోహదం చేస్తుంది. దీని ఫలితంగా కాలక్రమేణా బరువు పెరగవచ్చు. అంతేకాకుండా బీర్‌లోని ఆల్కహాల్ కంటెంట్ జడ్జిమెంట్ ను దెబ్బతీస్తుంది. పేలవమైన ఆహార ఎంపికలకు దారితీస్తుంది. బరువు పెరిగేందుకు కారణమవుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురించబడిన అధ్యయనం ప్రకారం, బీర్‌తో సహా అధిక ఆల్కహాల్ వినియోగం అధిక కేలరీలు తీసుకోవడానికి దారితీస్తుంది. ఊబకాయం ప్రమాదాన్ని పెంచుతుంది. జర్నల్ ఒబేసిటీ రివ్యూస్‌లో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం.. అధిక ఆల్కహాల్



వినియోగం జీవక్రియ ప్రక్రియలకు అంతరాయం కలిగిస్తుంది. బరువు పెరగడానికి దారితీస్తుంది. ముఖ్యంగా పొత్తికడుపు ప్రాంతం చుట్టూ కొవ్వు పెరుగుతుంది. తక్కువ కేలరీల బీర్లు లేదా లైట్ బీర్‌లను ఎంచుకోవడం వల్ల తక్కువ కేలరీలను పొందే అవకాశం ఉంటుంది. బరువు పెరిగే అవకాశం ఉండదు. శారీరక శ్రమతో అధిక కేలరీలను తగ్గించేందుకు ట్రై చేయండి. అయితే సమతుల్య ఆహారంలో భాగంగా అప్పుడప్పుడు బీరును ఆస్వాదించడం బరువుపై గణనీయమైన ప్రభావాన్ని చూపే అవకాశం లేదు.

# ఒళ్లు గుల్ల చేసే కీళ్ల నొప్పులు

ఈ మధ్య కాలంలో కీళ్ల నొప్పులు అనే పదం చాలా మంది నోట సాధారణంగా వింటున్నాం. అదే ఓ పది పదిహేనేండ్ల కిందటైతే కేవలం 60 ఏండ్లు దాటినవారిలో మాత్రమే ఈ సమస్య కనిపించేది. కానీ అభివృద్ధికి, పెరుగుతున్న పరిజ్ఞానానికి సమాంతరంగా మనుషుల్లో అనారోగ్య సమస్యలు కూడా అధికమవుతున్నాయి. ఈ క్రమంలో ఒకప్పుడు వయసు పైబడినవారిలో కనిపించే కీళ్ల నొప్పుల సమస్య (ఆర్థరైటిస్) ఇప్పుడు 20- 40 ఏండ్లవారిలోనూ చూస్తున్నాం. అయితే, నిజానికి ఆర్థరైటిస్‌కు వయసుతో సంబంధం లేదు. ఏ వయసువారి కైనా వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీన్ని దీర్ఘకాలిక వ్యాధిగా చెప్పవచ్చు. అలానే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అంటూ లేదు. కానీ, సకాలంలో చికిత్స తీసుకుంటే వ్యాధిని నియంత్రణలో ఉంచవచ్చు. ఒకప్పుడు ఆర్థరైటిస్‌కు చికిత్స అంతగా అందుబాటులో లేదు. అయితే, దశాబ్ద కాలం నుంచి ఆర్థరైటిస్ సమస్యలకు ప్రత్యేక చికిత్స అందుబాటులోకి వచ్చింది. ఇక మనలో చాలామందికి కీళ్లనొప్పులను చాలా తేలిగ్గా తీసుకుంటారు. సమస్యపై అవగాహన లేక తీవ్ర అనారోగ్యాలకు గురవుతారు. అందుకని కీళ్లనొప్పుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది అక్టోబర్ 12న ప్రపంచవ్యాప్తంగా 'వరల్డ్ ఆర్థరైటిస్ డే'ను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ నేపథ్యంలో కీళ్లనొప్పులు ఎందుకు వస్తాయి, వాటి వల్ల కలిగే అనర్థాలేంటి, వ్యాధి లక్షణాలు, నిర్ధారణ పద్ధతులు, అందుబాటులో ఉన్న చికిత్స విధానాలు తదితర అంశాలను గురించి తెలుసుకుందాం. కీళ్లకు సంబంధించిన వ్యాధులను




ఆర్థరైటిస్ డిసీజెస్ అంటారు. వీటిలో చాలా రకాలు ఉంటాయి.
కానీ ప్రధానంగా మూడు రకాలు సెప్టిక్ ఆర్థరైటిస్, ఆస్టియో ఆర్థరైటిస్, ఇన్‌ఫ్లమేటరీ ఆర్థరైటిస్ ఎక్కువమందిలో కనిపిస్తుంటాయి.
ఇక ఇన్‌ఫ్లమేటరీ ఆర్థరైటిస్ అనేది ఈ మధ్యకాలంలో సర్వసాధారణంగా కనిపించే సమస్యగా చెప్పవచ్చు. ఇన్ఫెక్షన్స్ వల్ల వచ్చే ఆర్థరైటిస్‌ను సెప్టిక్ ఆర్థరైటిస్ అంటారు. కీళ్లలో ఇన్ఫెక్షన్స్ వచ్చినప్పుడు లేదా శరీరంలో వచ్చిన ఇన్ఫెక్షన్స్‌కీళ్లకు వ్యాప్తి చెందినప్పుడు సెప్టిక్ ఆర్థరైటిస్ వచ్చే అవకాశాలుంటాయి. దీనివల్ల తీవ్రమైన కీళ్లనొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. వయసు రీత్యా వచ్చే కీళ్లనొప్పులను ఆస్టియో ఆర్థరైటిస్ అంటారు.


## 'అవకాశాల కోసం కమిట్‌మెంట్'.. అనన్య నాగళ్ల అదిరిపోయే సమాధానం!




అనన్య నాగళ్ల ప్రస్తుతం పొట్టేల్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానుంది. తంత్ర, డార్లింగ్ సినిమాలతో అలరించిన అనన్య మరోసారి అభిమానులను అలరించనుంది. సాహిత్ మోతూకూరి డైరెక్షన్‌లో వస్తోన్న పొట్టేల్ మూవీలో అనన్య లీడ్ రోల్‌లో కనిపించనుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్ రిలీజైంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ నిర్వహించారు. అయితే ఈవెంట్‌కు హాజరైన అనన్య నాగళ్లకు ఊహించని ప్రశ్న ఎదురైంది. ఓ జర్నలిస్ట్ క్యాస్టింగ్ కౌచ్ గురించి అడిగింది. తెలుగు అమ్మాయిలు ఇండస్ట్రీలోకి రావాలంటే భయపడతారు? ఇండస్ట్రీలో అవకాశాలు ఇవ్వాలంటే కమిట్‌మెంట్ అడుగుతారని టాక్ ఉంది.. మీకు ఇలాంటి అనుభవం ఎదురైందా? అని అనన్యను ప్రశ్నించింది. దీనిపై అనన్య మాట్లాడుతూ..'నాకైతే ఇలాంటి అనుభవం ఎదురుకాలేదు. మీరు తెలుసుకోకుండా వందశాతం ఉంటుందని ఎలా చెబుతున్నారు. ఇండస్ట్రీలో అలా జరుగుతుంది అని చెప్పడం వందశాతం తప్పు. అవకాశం రావడం కంటే ముందే కమిట్‌మెంట్ అనేది టాలీవుడ్‌లో లేదు. ఎక్కడైనా పాజిటివ్, నెగెటివ్ అనేది సమానంగా ఉంటాయి. మీకు అనుభవం లేకపోయినా ఎలా అడుగుతున్నారు.. నటిగా నేను చెబుతున్నా క్యాస్టింగ్ కౌచ్ పరిస్థితులైతే ఇండస్ట్రీలో లేవు' అని అన్నారు. కాగా.. అనన్య నటించిన పొట్టేల్ సినిమా ఈనెల 25న థియేటర్లలో సందడి చేయనుంది.

# వయ్యారాల వలలు విసురుతున్న విరూపాక్ష బ్యూటీ..







పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భీమ్లా నాయక్ మూవీలో సెకండ్ హీరోయిన్?గా నటించి ఆకట్టుకుంది. ఇందులో సంయుక్త కనిపించింది తక్కువ సమయమే అయినా ఫుల్ క్రేజ్ సొంతం చేసుకుంది. అందం, అమాయకత్వంతో ఆకట్టుకుంది ఈ అమ్మడు. మలయాళంలో అనేక చిత్రాల్లో నటించిన సంయుక్త మీనన్ తెలుగులో పవర్ స్టార్ తో పరిచయం అయ్యింది.పవన్ కళ్యాణ్,రానా హీరోగా నటించిన భీమ్లానాయక్ తో హీరోయిన్ గా టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భీమ్లా నాయక్ మూవీలో సెకండ్ హీరోయిన్‌గా నటించి ఆకట్టుకుంది. ఇందులో సంయుక్త కనిపించింది తక్కువ సమయమే అయినా ఫుల్ క్రేజ్ సొంతం చేసుకుంది. అందం, అమాయకత్వంతో ఆకట్టుకుంది ఈ అమ్మడు. తన అందంతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. దీంతో ఈ బ్యూటీకి యూత్ లో మంచి క్రేజ్ వచ్చేసింది.ఆతర్వాత సాయిధరమ్ తేజ్ సరసన విరూపాక్ష, ధనుష్ జోడిగా సార్ చిత్రాలతో హిట్స్ అందుకుంది. వరుసగా హిట్స్ అందుకుంటూ గోల్డెన్ బ్యూటీగా పేరు సొంతం చేసుకుంది.అయితే సంయుక్తకు తెలుగులో మాత్రం అంతగా అవకాశాలు రాలేదు. నటనపరంగా మంచి మార్కులు కొట్టేసిన ఈ ముద్దుగుమ్మకు కెరీర్ మాత్రం ఇప్పుడు సైలెంట్ అయ్యింది. చివరగా కళ్యాణ్ రామ్ సరసన డెవిల్ చిత్రంలో కనిపించింది సంయుక్త. ప్రస్తుతం నిఖిల్ సిద్ధార్థ్ నటిస్తున్న స్వయంభూ చిత్రంలో నటిస్తుంది. తాజాగా ఈ అమ్మడు గ్లామర్ గేట్లు ఎత్తేసింది. మొన్నటి వరకు పద్ధతిగా పక్కింటి అమ్మాయిగా కనిపించిన ఈ వయ్యారి.ఇప్పుడు అందాలు ఆరబోస్తూ సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేసింది. దాంతో ఈ అమ్మడు కూడా గ్లామరస్ పాత్రలకుఓకే చెప్పడానికి రెడీ అవుతుందని అంటున్నారు నెటిజన్స్. ఏదేమైనా సంయుక్త అందాలు అదుర్స్ అంటున్నారు కుర్రకారు.

## క్రైపెక్కిస్తున్న కీర్తిసురేష్.. బాలీవుడ్ ఆడియన్స్ కు క్లిన్ బౌల్డ్ చేసేలా ఉందిగా..



తెలుగులో నేను శైలజతో హీరోయిన్ గా పరిచయమైన ఈ భామ.. తొలి తోనే ప్రేక్షకులకు దగ్గరయింది. ఆతర్వాత వరుసగా తెలుగులో అవకాశాలు అందుకుంది. బ్యాక్ టు బ్యాక్ కుర్రహీరోల సరసన లు చేసింది. తెలుగులో తక్కువ సమయంలో క్రేజ్ తెచ్చుకున్న భామల్లో కీర్తిసురేష్ ఒకరు.కీర్తి సురేష్..తెలుగు, తమిళం భాషలలో వరుస లు చేస్తూ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ..ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టింది.హిందీలో బ్యాక్ టూ బ్యాక్ఆఫర్స్ అందుకుంటుంది. తెలుగులో నేను శైలజ తో హీరోయిన్ గా పరిచయమైన ఈ భామ.. తొలి తోనే ప్రేక్షకులకు దగ్గరయింది. ఆతర్వాత వరుసగా తెలుగులో అవకాశాలు అందుకుంది. బ్యాక్ టు బ్యాక్ కుర్రహీరోల సరసన లు చేసింది. అలాగే మహానటి తో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయింది. అలాగే ఇప్పుడు స్టార్ హీరోల ల్లోనూ నటిస్తుంది. తెలుగు, తమిళ్ తో పాటు హిందీలోనూ చేస్తోంది. ఇప్పటివరకు హిందీలో ఆమె నటించిన ఫస్ట్ మూవీ విడుదల కాలేదు. కానీ ఇప్పటికే అక్కడ అవకాశాలు దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తుంది. కీర్తి ఫస్ట్ బాలీవుడ్ మూవీ ఇప్పుడు షూటింగ్ జరుపుకుంటుంది. కీర్తి రెమ్యునరేషన్ కూడా భారీగా అందుకుంటుంది. ఇదిలా ఉంటే ఈ ఆమధ్యకీర్తి తన అందాలతో ఆకట్టుకుంటుంది. బా లీవుడ్ లోకి ఎంట్రీ ఇవ్వనున్న ఈ భామ తన అందాలతో కుర్రాళ్ళ మతిపోగొడుతోంది. అయితే ఈ అమ్మడికి అప్పుడే బాలీవుడ్ నీళ్లు పడ్డాయి అని కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. హిందీలో ఆఫర్స్ కోసమే కీర్తి అందాలు ఆరబోస్తుంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215